# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 11, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు




## మహాశివరాత్రి పర్వదినంకు పటిష్టమైన ఏర్పాట్లు




16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ఏసీబీ అధికారుల దాడులతో ఉలిక్కి పడుతున్న రవాణా శాఖ...

ములుగు జిల్లా రవాణా శాఖ పై ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు వినికిడి...

ఎవరిపై దాడులకు దిగుతారో అని బిక్కుబిక్కుమంటున్న లంచావతారాలు...


ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాక రేపుతున్న ఏసీబీ దాడులు

రవాణా శాఖలో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న వైనం...



2 లో..

# నెక్స్ట్.. ఎవరు...?




ములుగు జిల్లా ప్రభాత వార్త: నెలనెలా వచ్చే జీతం చాలదన్నట్లు రవాణా శాఖాధికారులు లంచాలకు మరిగి అక్రమంగా డబ్బులు గుంజి... కోట్ల రూపాయల ఆస్తులు అడ్డగోలుగా పోగేసుకున్నారు. 100 గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు నేల కూలిన సామెత జైలు ఊసలు లెక్కపెడుతున్న రవాణా శాఖ అధికారుల తీరుకి సరిపోలుతుంది. రవాణా శాఖలో అవినీతి అధికారుల ఆగడాలు పెచ్చుమీరిపోయి ఏసీబీ అధికారులకు చిక్కి జైలులో ఊచలు లెక్కపెడుతున్న వైనం ఆ శాఖలో అవినీతి ఆనకొండలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా శాఖ అధికారుల అక్రమాలపై గట్టిగానే కన్నేసింది. ఈ క్రమంలో మహబూబాద్ జిల్లా ఎంవీఐ గౌస్ పాషా అడ్డదారిలో ఆస్తులు విచ్చలవిడిగా సంపాదించారని ఏసీబీ అధికారులకు ఉప్పందడంతో...కార్యాలయాల్లో తనిఖీలు చేయగా తన వ్యక్తిగత డ్రైవర్ నుంచి గౌస్ పాషాకు రూ2.94కోట్ల లావాదేవీలు జరిగిన సంఘటన గుర్తించి ఏసీబీ అధికారులు అవాక్కైన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా అప్పుడు సంచలనం సృష్టించింది.

# అమ్మవార్ల పండుగకు అంతా సన్నద్ధం




జాతర పరిసరాల్లో అడవంతా భక్తులే

ఎల్లుండె మండె మెలిగె పండుగ

మినీజాతరకు సర్వం సిద్దమం టున్న కలెక్టర్ దివాకర్

తాడ్వాయి, 10 ఫిబ్రవరి, ప్రభాతవార్త : భక్తులు కోరినకోర్కెలు తీర్చె అమ్మవార్ల పండుగకు వేళాయె.అన్నిశాఖల ద్వార చేపట్టిన పనులన్నీ దాదాపుగ పూర్తయ్యాయని కలెక్టర్ పరశీలనలో వెల్లడయింది. వేలాదిమంది భక్తులతో గద్దెలు కిక్కిరిసాయి. జంపన్నవాగులో నల్లాలకింద భక్తజనం పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తలకోసం ఏర్పాటుచేసిన వసతీగృహలు సరిపోలేదు. జాతర పరిసరాల్లోని అడవిలో చెట్లకింద విడిది చేసి వంటావార్పు చేస్తున్నారు. మేడారమంతా భక్తులతో నిండుతుంది. గద్దెలేకాకుండా ఆర్టీసి వైజంక్షన్, చింతల్ క్రాస్, కొత్తూరు, కన్నెపెల్లి, ఊరట్టం గ్రామాల ద్వారా వాహనాలు, ఎడ్లబండ్లలో భక్తులు చేరుకుంటారు. భద్రాద్రికొత్తగూడెం నుంచి వచ్చిన భక్తులు శివరాం సాగర్ చెరువు ముందట గల వి.ఐ.పి పార్కులో దిగుతారు. అక్కడినుంచి డోలివాయిద్యాలతో గద్దెలను సందర్శించి మొక్కులిస్తారు.

2 లో..





16లో..

## డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి లో భూసర్వే పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

ప్రభాతవార్త, వరంగల్ కలెక్టరేట్ : హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఖాజీపేట లోని సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో సోమవారం క్షేత్రస్థాయి లో పరిశీలించి సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా భినక్షభి పథకంలో..



16లో..

## ఏసిబికి చిక్కిన ఏఈ

హన్మకొండ బ్యూరో/ సంగెం, ప్రభాత వార్త: సంగెం మండలం కుంటపెల్లి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న పంచాయితీ రాజ్ శాఖ ఏ ఈ రమేష్ ను సోమవారం ఏ సి బి అదికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.సంగెం మండలం పరిధిలోని కుంటపల్లిలో ఇంటి నిర్మాణానికి అనుమతి కోసం రూపాయలు 80000 ఏఈ డిమాండ్ చేయగా సదరు గృహ యజమాని ఏసీబీని ఆశ్రయించాడు.

# నెక్ట్స్... ఎవరు...?

మొదటిపేజీ తరువాయి

ఆ ఘటన మరవక ముందే డిటిసి పుప్పాల శ్రీనివాస్ అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులు చాకచక్యంగా వ్యవహరించి ఆదాయానికి మించి ఆస్తులు కూడా పెట్టిన వైనం గుట్టు విప్పారు. ఎకరాల కొద్ది భూమి, బంగారం, ఓపెన్ ప్లాట్స్, విదేశీ మద్యం పట్టుబడంతో ఏసీబీకి చిక్కి. ఊచలు లెక్కపెడుతున్న తీరు ఇతర అధికారులకు నిద్రలేని కాల రాత్రులే మిగులుతున్నాయి. డీటీసీ శ్రీనివాస్ ఏసీబీకి పట్టుపడ్డాడన్న విషయం ఆ శాఖలో పలువురు అధికారులకు ముత్యమంతలు పట్టించాయి. ఇంతలోనే విధుల్లో నిర్లక్ష్యం చేశారంటూ డీటీవో గంధం లక్ష్మీపై వేటు పడడంతో అసలు రవాణా శాఖలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో అవినీతి అధికారులలో గందరగోళం నెలకొంది.

ఏసీబీకి చిక్కి జైలుపాలైన డీటీసీ పుప్పాల శ్రీనివాస్ సస్పెన్షన్, డీటీవో గంధం లక్ష్మి సస్పెన్షన్ తో ఏసీబీ బాణం తర్వాత ఎవరికి గుచ్చుకుంటుందోనని గోడ మీది పిల్లిలా అవినీతి అధికారులు చూస్తున్నారని తెలుస్తోంది.

రవాణాశాఖ కార్యాలయాలు అవినీతిమయంగా మారాయి. ముడుపులు ముడితే తప్ప పనులు చేయడం లేదు ఆర్టీఏ అధికారులు, వాహనదారులు ఏ పని కోసం వచ్చిన మామూళ్లు చెల్లించుకోవాల్సిందేనన్న ఆరోపణలు వెల్లు వెతుకుతున్న నేపథ్యంలో ఏసీబీ చేస్తున్న ఈ దాడులకు ప్రజల మద్దతు తెలుపుతున్నారు. రోజురోజుకు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్టీఏ కార్యాలయాలకు సేవల కోసం వచ్చే వాహనదారుల సంఖ్య కూడా పెరుగుతోంది. దానికి తగ్గట్టు ఆర్టీఏ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు కాసుకు కూర్చుంటున్నారనే చర్చ జరుగుతోంది. కోడ్ భాషతో రూ.కోట్లు కొల్లగొడుతున్నారని బాధితులు బహిరంగంగానే ఫిర్యాదులు చేసిన గతంలో ఉన్నతాధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఏసీబీ దాడులు రవాణా శాఖలో అక్రమంగా కోట్లు కూడా పెట్టిన అధికారులపై విరుచుకుపడుతుండంతో ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో కూడా ఏ క్షణం ఏం జరుగుతుందోనని అక్కడి కిందిస్థాయి సిబ్బంది చర్చించుకుంటున్నారని వినబడుతోంది. గతంలో ఇక్కడ పనిచేసిన కొందరు అధికారులు అడ్డదారులలో అక్రమంగా కోట్లు కూడా పెట్టి వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో భారీ భవంతులు నిర్మించినట్లు ఆ శాఖలోనే వినబడుతోంది. వరస ఏసీబీ దాడులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రవాణా శాఖ అధికారులలో నెక్ట్స్ ఎవరు ఏసీబీకి చిక్కుతారో అని భయాందోళనలో తమ గోడు ఎవరికి చెప్పుకోలేక, అడ్డదారిలో దోచిన కరెన్సీ కట్టలు ఎక్కడ దాయాలో తెలియక ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్టు వినికిడి.

## అమ్మవార్లపండుగకు అంతా సన్నద్ధం

మొదటిపేజీ తరువాయి

**మండెమెలిగె పండుగకు సిద్ధం**

మండెమెలిగె పండుగకు పూజారులు అంతాసిద్ధం చేశారు ఈబుధవారం ఉదయం గద్దెలను శుద్ధిచేసి పసుపు,కుంకుమలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు. సమ్మక్కపూజారుల అద్యక్షులు జగ్గారావు అద్వర్యంలో గద్దెల వద్దపూజలు చేస్తారు. సమ్మక్కదేవతకు పూజలు చేసి మొక్కులు సమర్పించుతారు. దీంతోపండుగ ప్రధానఘట్టం ప్రారంభం అవుతుంది. ఈరోజంతా పూజారులు ఉపవాసంతో ఉంటారు. ఇదేరోజు సమ్మక్కదేవతను గుడినుంచి రాత్రిగద్దెలకు తరలించి, గద్దెలపై ప్రతిష్టచేస్తారు. అదేవిధంగా కన్నెపెల్లినుంచి కాకసారయ్య ప్రధానపూజారి సారలమ్మను మేడారం తరలించి గద్దెపై ప్రతిష్టచేస్తారు. ఇదేరోజు సాయంత్రం పూనుగొండ్ల నుంచి పెనుక వంశస్తులు పగిడిద్దరాజు(సమ్మక్కభర్త)నుతీసుకుని మేడారం చేరుకుని గద్దెలపై ప్రతిష్టచేస్తారు. అదేవిధంగా గోవిందరాజు ను దొడ్డనుంచికాకవంశస్తులు మేడారం తరలిస్తారు. ఈరోజురాత్రె ప్రధిన ఘట్టంప్రారం అవుతుంది. శుక్రవారం భక్తులమొక్కులు శనివారం దేవతలు వనప్రవేశం చేస్తారు.

## ఏసిబికి చిక్కిన ఏ ఈ

మొదటిపేజీ తరువాయి

దీంతో హనుమకొండ లోని ఒక ప్రైవేటు కార్యాలయంలో రూపాయలు 10000 లంచం తీసుకుంటుండగా ఏసిపి అధికారులు దాడులు నిర్వహించి ఏఈ రమేష్ ను అస్త్రన్నారేను అదుపులోకి తీసుకున్నారు. వీరిని ఏసీబీ కోర్టులో హాజరు పరిచిన అనంతరం స్థానిక పోలీసులకు అప్పగించడం జరిగింది. ఏసీబీ దాడుల నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది ఒక్కసారి ఉలిక్కిపడి అప్రమత్తమయ్యారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం



దుగ్గొండి, ఫిబ్రవరి 10, (

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ముందుగా బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు దావఖానలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, సూపర్ వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, సరస్వతి, విజయ, ప్రభావతి, సునిత, ఆశాలు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో బాలాజీ విద్యార్థుల ప్రభంజనం

నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మార్షల్ ఆర్ట్స్ మనిషికి ఆత్మవిశ్వాసాన్ని ఆరోగ్యాన్ని ఇస్తుందని అంతేకాకుండా ఈ కరాటే ఆత్మరక్షణ కోసం ఉపయోగించుకునే అద్భుతమైన కళ అని బాలాజీ విద్యా సంస్థల అధినేత డా.పేరు రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూలు విద్యార్థులు షోటోకాన్ జపాన్ కరాటే ఇండియాహంబు సంస్థ ఆదివారం నర్సంపేటలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని 54 పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వెయ్యి మందికి పైగా పాల్గొన్న ఈ పోటీల్లో బాలాజీ పాఠశాల నుండి కాటా, కుమ్తే విభాగాల్లో 20మంది గోల్డ్ మెడల్స్, 34మంది సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకోవడం హర్షనీయమన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండి. రియాజుద్దీన్, క్రాంతికుమార్, రామ్మూర్తి, యాకుబ్ రెడ్డిలతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతాంజలి విద్యార్థుల విజయ ప్రభంజనం



నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పట్టణంలోని గీతాంజలి డిజీ స్కూల్ విద్యార్థులు ఒలంపియాడ్ లో ప్రతిభ కనబర్చినట్లు గీతాంజలి విద్యా సంస్థల ఛైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో ఐదవ తరగతికి చెందిన పి.అభిరామ్ రెడ్డి స్టేట్ మొదటి ర్యాంకు, నాల్గవ తరగతికి చెంది ఎం.మయాంక్ దీపక్ జిల్లా సెకండ్ ర్యాంకు అదేవిధంగా మూడో తరగతి ఎస్.రిషిత, ఎన్.హిమాన్స్, 4వ తరగతి బి.సాయితన్వి, ఐదవ తరగతి హిమబిందు, ఎస్.ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక బహుమతులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో నాల్గవ తరగతి విద్యార్థి ఏ.హార్దిక్ ఒక గోల్డ్ మెడల్, రెండు సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 1వ తరగతి విద్యార్థి ఎన్.సాయివిరాట్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ విద్యార్థులను అభినందించారు.

## గ్రామగ్రామాన బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం



నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ సోమవారం ఉదయం డివిజన్ లోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక నిరసన కార్యక్రమాన్ని డివిజన్ లోని 179 గ్రామాలలో ఒకే రోజు, ఒకే సమయాన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్నవడ్లకు బోనస్, రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.

## షాపుల యజమానులు ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పట్టణంలో పలు వర్తక వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు వారికి సంబంధించిన షాపులకు ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని మున్సిపాలిటి శానిటరి ఇన్ స్పెక్టర్ బి.నాగరాజు తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపాలిటి కార్యాలయంలో వ్యాపార సంస్థల యూనియన్ అధ్యక్షతతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపా రస్తులందరు ఆన్ లైన్ లో కొత్త ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని అదేవిధంగా రిన్యూల్ చేసుకునే వారు చేసుకోవాలని వారం రోజులు లోపు అందరు వ్యాపా రస్తులు ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోకుంటే వారి షాపులను సీజ్ చేసి చట్టప రమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక వాణిజ్య వ్యాపారస్తుల యూనియన్ అధ్యక్షులు, మీసేవా నిర్వాహకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయక ధర్నాలు చేయడం సిగ్గుచేటు

**-కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్**

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని విస్మరించిన నాయకులు నేడు గ్రామాల్లో ధర్నాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భుక్యా గోపాల్ నాయక్ మండిపడ్డారు. మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలను తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి ఏడాది పూర్తయిందన్నారు. అలాంటిది కాంగ్రెస్ పాలనలో ఎన్నో పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. వాస్తవాలు తెలుసుకోక బిఆర్ఎస్ నాయకులు అధికారం కోసం తహ తహ లాడుతున్నారన్నారు. పదేండ్ల పాలనలో యువతను విస్మరించి ఒక్కరికి కూడా ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అలాగే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్చుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చౌకబారు కార్యక్రమాలను ఆపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి దశల వారిగా ఒక్కో కార్యక్రమాన్ని అమలు చేసి తీరుతుందన్నారు. మరోసా ఇలాంటివి జరిగితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు.

## విద్యార్థుల మధ్యాహ్నభోజనానికి ఎబిఎస్ఎఫ్ కమిటి సాయం

నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన సౌకర్యం కోసం ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ 50 కేజిల బియ్యాన్ని సోమవారం అందించారు. డివిజన్ నుండి వివిధ ప్రాంతాల నుండి విద్య అభ్యసించేందుకు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్లాసులు జరుగుతున్న క్రమంలో చాలా మంది విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గ్రహించి అధ్యాపక బృందం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా అట్టి విద్యార్థులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు కోసం ఎబిఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, బిక్షపతి, కిరణ్, విద్యార్థి నాయకులు ప్రశాంత్, వినయ్, రోహిత్ పాల్గొన్నారు.

## చలపర్తి గిడ్డంగులను పరిశీలించిన కలెక్టర్

దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండలంలోని చలపర్తి గ్రామంలో గిడ్డంగులను సోమవారం జిల్లా కలెక్టర్ డా.సత్యశారద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను నిల్వ చేసేందుకు గిడ్డంగులను ఉపయోగిస్తారన్నారు. ఈ గిడ్డంగులలో పండించిన సరుకులను రక్షించుకునేందుకు గిడ్డంగులను ఉపయోగిస్తారన్నారు. ఏ సరుకులను నిల్వ చేస్తున్నారో వివరాలుఅ డిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

# పండ్ల తోటలు సాగు చేస్తున్న రైతులకు బోర్ బావులు మంజూరు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

మా తోట కార్యక్రమంలో భాగంగా పండ్లతోటలు సాగు చేస్తున్న రైతులకు బోర్ బావులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రెవిన్యూ, అటవీ, మా తోట రైతులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో



నాబార్డు ఆధ్వర్యంలో మా తోట కార్యక్రమాన్ని చేపట్టి గిరిజన రైతులు పండ్లతోటలు సాగుచేస్తున్నారని తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కలు సంరక్షణకు నీటి సౌకర్యం కల్పించాల్సి ఉన్నందు నఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు బోరు బావులు మంజూరు చేయాలని తెలిపారు. మండలంలో సుమారు 10 బోరుబావులు మంజూరు చేయడం జరిగిందని వాటిని వెంటనే వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## అలరించిన బొమ్మల కొలువు

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



భూపాల్ పల్లి ఏరియాలో సింగరేణి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బొమ్మల కొలువు పలువుని ఆకట్టుకుంది పట్టణంలోని మంజునగర్ ఏరియా ఇల్లందు క్లబ్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు కార్యక్రమంలో భాగంగా భువనగిరి సమీపంలోని స్వర్ణ దేవాలయం మాదిరిగా ఆకృతిని నిర్మించారు అట్టి నిర్మాణమును సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరాం భార్య శారదా బలరాం పరిశీలించారు స్వర్ణ దేవాలయం మాదిరిగా నిర్మించిన ఆకృతిని చూసి సంబరం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి సునీత రాజేశ్వర్ రెడ్డి లేడీస్ క్లబ్ సెంబర్లు పాల్గొన్నారు

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

*గణపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు వరంగల్ కు చెందిన నేరేడు కొమ్ము నర్సింగరావు, శైలజ దంపతులు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రానికి చెందిన ప్రసాద్ హోటల్ నిర్వాహకులు రెబ్బ ప్రసాద్ నాగమణి దంపతులు, ఫౌసండ్ క్వార్టర్స్ కు చెందిన సింగరేణి ఉద్యోగి కుందేళ్ళ జ్యోతి, చిన్నయ్య దంపతులు దాన బస్తాలను అందజేశారు. సోమవారం రుద్రాభిషేకం అనంతరం దాన బస్తాలను అందజేసిన దంపతులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆలయానికి దాన బస్తాలు అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కేయూలో వివిధ విభాగాలకు నూతన పరిపాలన అధికారులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ వివిధ కార్యాలయాలకు నూతన పరిపాలన అధికారులను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారిచేసారు, వీరిలో ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య టి.మనోహర్, ఆచార్య పి.వరలక్ష్మీ, ఆచార్య సి.జే. శ్రీలత, ఆచార్య ఎం.శ్రీనివాస్, డాక్టర్ కే.మమత, డాక్టర్ కే.అయిలయ్య ఉన్నారు. ఆచార్య సురేష్ లాల్ కు దూర విద్య కేంద్ర సంచాలకులుగా, ఆచార్య టి.మనోహర్‌కు క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, ఆచార్య పి.వరలక్ష్మీకి కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్‌గా, ఆచార్య సి.జే. శ్రీలత కు అడ్మిషన్ ల డైరెక్టర్‌గా, డాక్టర్ కే. మమత కు క్యాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గా, డాక్టర్ కే. అయిలయ్య కు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్‌ల డైరెక్టర్‌గా, ఆచార్య ఎం. శ్రీనివాస్ ను లీగల్/ఆర్.టి.ఐ. సెల్ల అండ్ ఎస్టేట్ డైరెక్టర్‌గా ఇస్తూ ఉత్తర్వులు అందచేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వారిని అభినందించారు.



## 13 సెల్ ఫోన్ లను రికవరి చేసిన భూపాలపల్లి పోలీసులు

*భూపాలపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో భూపాలపల్లి పోలీసులు పోగొట్టుకున్న సెల్ ఫోను లను తక్కువ సమయంలో బాధితులకు అప్పగించారు. వివిధ సమయాల్లో బాధితుల సెల్ ఫోన్ లు మిస్సవ్వగా, అట్టి వివరాలు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ నెంబర్లు వెబ్సైటులో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరిచి 13 మంది ఫోన్లు రికవరీ చేసి వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, మరియు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ సెల్ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెంటనే పోర్టల్ ద్వారా మొబైల్ కు సంబధిత వివరాలు వెబ్సైటులో వెళ్లి అందులో పూర్తిగా వివరాలు నమోదు చేసిన తరువాత వారి సెల్ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని, ఈ సాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బోనస్ పాయే బోగస్ ఆయే

**ముసలోళ్ళకి పెన్షన్ రాక టెన్షన్ అయ్యేఇప్పుడు కాకపోతే ఇంకా మూడేళ్ళు కష్టపడాలేకేసిఆర్ నాయకత్వంలోనే పనిచేస్తా, మీ అందరికీ అండగా అందుబాటులో ఉంటా..**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి , ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి, గణపురం మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ రేపు రానున్న స్థానిక ఎన్నికల్లో మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపుతో మన ప్రతిపక్షం అంటే అధికార ప్రభుత్వానికి దడ



పుట్టాలే, అందుకే అభ్యర్థి ఎన్నిక మీ బాధ్యతే, వారి గెలుపు కూడా మీ బాధ్యతే, ఓటు అనే బ్రాహ్మస్త్రంతో అధికార కాంగ్రెస్ పార్టీకి చెమటలు పట్టాలె, గ్రామాల్లో, ప్రజల్లో మార్పు తీసుకుని వచ్చే బాధ్యత మీదే అని అన్నారు. కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు పనిచేస్తే ఆచరణలో అమలు కాని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత రేవంత్ రెడ్డి మాట మీద నిలబడే పరిస్థితి లేదన్నారు. ఆశకి పోయి ప్రజలందరూ బానిసలు అయ్యే, గెలిచిన 100 రోజుల్లో ఋణమాఫీ చేస్తా అన్నాడు, ఇప్పటికి పూర్తి స్థాయిలో చేయలేదని ఆరోపించారు. ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే ఇద్దరికి పెన్షన్ ఇస్తా అన్నాడు, ముసలవ్వలు కనీసం ఒక్కరికైనా వస్తాదో రాదో అని టెన్షన్ పడుతున్నారని అన్నారు. రైతులు మన ప్రాంతంలో వడ్లు ఎక్కువగా పండిస్తారని, అందులో సన్న వడ్లకు,దొడ్డ వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తా అన్నాడు , బోనస్ రాకపాయే, బోగస్ ఆయే.. కేసిఆర్ రైతులకు రైతు బంధు ఎకరాకు రూ. 10000/ ఇస్తే బిచ్చగాలకు వేసినట్టు ఇస్తుండు, మేము అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15000/ ఇస్తామని చెప్తే రైతులు ఆశపడే రెండు పంటలకు రైతు భరోసా ఎగొట్టి, ఆఖరికి పైలెట్ ప్రాజెక్ట్ కింద రూ. 6000/ చొప్పన వేస్తా అని జనవరి 26న ఎకరాకు 6000 మీ అకౌంట్లో పడుతాయాన్ని చెప్పి మాట మార్చి ఆగస్టులో ఇస్తానన్ని మోసం చేశారని ఆరోపించారు. ఆడబిడ్డలందరికి గృహలక్ష్మి కింద రూ. 2500/ ఇస్తానన్నాడు మహిళలందరు ఆశపడే, ఆశ అడియాసాలు అయ్యే, భూపాలపల్లి శాసన సభ్యుడికి ఓపికే లేదని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అనేక పనులు మంజూరు చేసిన వాటిని ఆయన గ్రామానికి నిధులు మళ్లీస్తూ శిలా ఫలకాలు వేస్తున్నారని విమర్శించారు. వాళ్ళ చెయ్యి ఇప్పుడు మన దగ్గర ఇరుక్కుంది, ఇప్పుడే గట్టిగా పట్టుకోవాలి, లేదంటే మళ్ళీ మూడేళ్ళ వరకు దొరకరని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో వెనకపడిపోతుందని, ఈ రోజు ఫారెస్ట్ అధికారులకు సూచిస్తున్న పేద ప్రజలను, పేద గిరిజనులను ఇబ్బంది పెట్టడం కాదు, విచ్చలవిడిగా పోడు చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఉక్కుపాదం మోపాల్ అనే డిమాండ్ చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఖచ్చితంగా మెజారిటీ సర్పంచ్లను, ఎంపీటీసీలను, జడ్పీటీసీ లను మనం గెలవాలని పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మరియు గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీపిపిలోఆర్టిజన్ కార్మికులకు యూనిఫామ్‌ల అందజేత

*గణపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండలం లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు యూనిఫాం ను కేటీపిపిసంస్థ సోమవారం అందజేశారు . కెటిపిపి యాజమాన్యం విద్యుత్ సంస్థ కాంట్రాక్టు కార్మికులుగా ఉన్న వారిని స్టాండింగ్ ఆర్డర్స్ ఆక్ట్ 1946 మరియు రూల్స్ 1953 టీజీ 217/2017 ద్వారా ఆర్టిజన్ కార్మికులు గా ఇండస్ట్రియల్ రిలేషన్స్ లో విలీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ లో ఓ అండ్ యం కార్మికులకు ,ఆర్టిజన్ కార్మికులకు యూనిఫాం క్లాత్ ఇవ్వాలని కోరగా ఎట్టకేలకు 6 సంవత్సరాల కెటిపిపి లోని ఆర్టిజన్ కార్మికులకు అందించినందుకు జెన్ కో, కెటిపిపి యాజమాన్యంకు చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ కు కేటీపిపి ఆర్టిజన్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మామిండ్ల నాగరాజు, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, రమేష్, ధర్మారావు, షిరాజ్, రవిందర్ వేణు, రమేష్, రాజు రాకేష్ నెల్సన్ మల్లయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు




## కుంభాభిషేకం విజయవంతం

### కృతజ్ఞతలు తెలిపిన ఈఓ మహేష్

*కాళేశ్వరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల సూచనల మేరకు మూడు రోజులపాటు మహాకుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు? ఇట్టి కుంభాభిషేకం ఏర్పాట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా స్థాయి అధికారులను సమన్వయపరిచి ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించుటకు తోడ్పడిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, వివిధ స్థాయిలలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి కాళేశ్వరం గ్రామంలో, దేవస్థాన ఆవరణలో గోదావరి నదిలోని స్నాన ఘట్టాల పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న జిల్లా పంచాయతీ అధికారి, సిబ్బందికి, మెడికల్ అండ్ హెల్త్ అధికారులకు సిబ్బందికి, గోదావరి నది వద్ద స్నానాల చేయుటకు షవర్స్ ఏర్పాటు చేసిన ఇరిగేషన్ సిబ్బందికి , రూరల్ వాటర్ సప్లై అధికారులకు, వారి సిబ్బందికి, ఆర్టీసీ అధికారులకు, సిబ్బందికి, శ్రీకాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అర్చకులు, ఇతర సిబ్బంది ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా కుంభాభిషేకం ఉత్సవాలను గ్రామ గ్రామాన ప్రచారం అయ్యే విధంగా పత్రికలు మరియు టీవీ ఛానల్ల ద్వారా ప్రచారం చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు మరియు డిపిఆర్ఓకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు ఈఓ మహేష్ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు సైకిల్ల పంపిణీ

*మహాముత్తారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్ట్రీట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పోలారం, అంకుశాపూర్ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సైకిల్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ..స్ట్రీట్ సోషల్ సర్వీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థులకు సైకిల్ అందజేయడం అభినందనీయం అన్నారు. కరోనా సమయంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి స్ట్రీట్ సోషల్ సర్వీస్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరిసా కలలను నిజం చేసే విధంగా హైదరాబాద్ కు చెందిన స్ట్రీట్ సోషల్ సర్వీసెస్ ఉపాధ్యక్షులు ముంజేశ్వరి కళ్యాణ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైకిల్ ధరలో సగం ఖర్చు భరించి సైకిల్లు అందజేయడానికి ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, పెనుకుల యాదగిరి, జీ .సుధాకర్ రెడ్డి , వెంకటేష్, కుమార్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కాళ్ళు కోల్పోయిన బాధితునికి సహాయం చేసిన చీమల రాజు బృందం

*కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో సబ్ స్టేషన్ పల్లెకి చెందిన తోట రవికి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్సలో భాగంగా అతని రెండు కాళ్ల తొలగించడం జరిగిందని తెలిపారు. బాధితుడు నిరుపేద కావడంతో ఆర్థిక సహాయం చేయడం కోసం చీమల రాజు కాస్త ముందుకు వచ్చి తన మిత్రుల బృందంతో సోషల్ మీడియా ద్వారా పిలుపు ఇవ్వడంతో కాటారం మరియు పరిసర ప్రాంత గ్రామాలలో వ్యాపారస్తులు, ప్రజలు మరియు మిత్రుల ద్వారా విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలు అక్షరాలా రూ.1,55,000( లక్ష యాభై ఐదు వేల రూపాయలు) జమ చేసి బాధితుడు రవి తల్లి రాధమ్మ, కుమారుడు జయకృష్ణకి సోమవారం అందజేశారు.విరాళాలు సేకరించిన చీమల రాజు బృందం పెండ్యాల రంజిత్ కుమార్ , మాచర్ల రాజేందర్, తోట రాజేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్ , దబ్బేట మహేష్, చీమల శ్రీనివాస్ తదితరులు విరాళాలు సేకరించడంలో చీమల రాజుకి సహాయపడ్డారని తెలిపారు.విరాళాల ద్వారా జమచేసినా డబ్బులను నగదు రూపంలో సోమవారం మధ్యాహ్నం వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల వ్యవస్థాపకులు జనగామ కరుణాకర్ రావు, బచ్చు ప్రకాష్, చీమల రాజయ్య, అమీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్దార్ కుటుంబానికి మాజీ ఉప సర్పంచ్ ఆర్థిక సహాయం

*కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లికి చెందిన పాన్ షాప్ నిర్వాహకులు సబ్దార్ అనే యువకుడు ఇటీవలే గుండెపోటుతో మరణించగా సోమవారం కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. సబ్దార్ అందరితో కలివిడిగా స్నేహపూరితంగా ఉండేవాడని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. సబ్దార్ ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు నాయిని శ్రీనివాస్ ప్రకటించారు.

## పట్టభద్రుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*మల్హర్ రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు పిసిసిఅధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి కి మద్దతుగా మండల కాంగ్రెస్ నాయకులు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్, జిల్లా జనరల్ సెక్రటరీ అయిత రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య,పీ ఏ సి ఎస్ కో ఆప్షన్ సభ్యులు కటకం శ్రీనివాస్ తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

*మల్హర్ రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



మండలంలోనిపెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గాదంపల్లి గ్రామానికి చెందిన తాటికొండ శ్రీలతరాఘవాచారి కుమారుడు అఖిల్ రిసెప్షన్ వేడుకలో మండల బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దతుండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు నారా రమేష్,తాజామాజీ సర్పంచ్ ఇనగంటి విజయ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గాదం సుధాకర్, యూత్ అధ్యక్షులు ఆడవాల రాజు, సీనియర్ నాయకులు బండారి సమ్మయ్య , నల్లాల బుచ్చిరెడ్డి, జోడు చంద్రయ్య, మందపల్లి రమేష్, బియ్యని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్‌లో మెరిసిన గురుకుల మణిరత్నాలు

*కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



భూపాలపల్లి జడ్ పి హెచ్ ఏస్ లో జరిగిన జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ ప్రతిభ పరీక్షలో కాటారం గిరిజన గురుకుల కళాశాల బాలుర 10వ తరగతి విద్యార్థులు ఎన్. మణిదీప్ ప్రథమ స్థానం, కే . అభిరాఘవ కళ్యాణ్ తృతీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ హెచ్. రాజేందర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జయశంకర్ జిల్లా విద్యా అధికారి ఎం. రాజేందర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రం అందుకున్నారని తెలిపారు. వీరిరువు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని తెలియజేశారు. వీరిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డి సి ఓ, కళాశాల ప్రిన్సిపాల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, పీడీ, పిఈటి, కోచ్ , విద్యార్థుల విజయానికి కారణం అయిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు అయిన కొండ రాజయ్యని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ప్రకటించారు.

## రాష్ట్రస్థాయికి కాళేశ్వరం విద్యార్థిని ఎంపిక

*కాళేశ్వరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం భూపాలపల్లిలో ఫిజికల్ సైన్స్ ఫోరం నిర్వహించిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో జడ్పిహెచ్ఎస్ కాళేశ్వరం విద్యార్థిని కటుకు అలేఖ్య రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ అన్నారు వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషకరమని రాష్ట్రస్థాయిలో కూడా ఇదే విధంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ ఘనత సాధించిన కటుకు అలేఖ్యను గైడ్ ఉపాధ్యాయులు రాజేందర్ ప్రత్యేకంగా ఎచ్ఎం అభినందించారు ఈ విద్యా సంవత్సరంలోనే పాఠశాల నుండి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయికి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయికి సోమవారం ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయికి విద్యార్థులు ఎంపికై పాఠశాల స్థాయిని చాటి చెప్పారని అన్నారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్లనే విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు.



## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో సలహాలు

### సూచనల బాక్స్ ఏర్పాటుచేసిన ఆర్ ఎం

*ఫిబ్రవరి 10, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఇటీవల కాలంలో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ గా వచ్చిన డి విజయభాను అనతి కాలంలోనే ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల కోసం అనేక నూతన కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారు. దానిలో భాగంగా ఈ మధ్యకాలంలో ఉద్యోగుల శ్రేయస్సు ముఖ్యమని భావించి ఉద్యోగుల స్పౌస్ లకు రెండుసార్లు గ్రాండ్ ఛాలెంజ్ హెల్త్ క్యాంపులు పెట్టి హెల్త్ క్యాంపు లలో ఉద్యోగుల స్పౌస్ లకు హెల్త్ క్యాంపు రిపోర్ట్స్ ఆధారంగా సరియైన ట్రీట్మెంట్ ఇచ్చే విధంగా హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా ఉద్యోగులు ఎంత సంతోషంగా ఉంటే ఆర్టీసీ అంత అభివృద్ధి చెందుతుందని భావించి దానిలో భాగంగా ఆర్టీసీ కార్మికులు బాగుండాలంటే వారి కుటుంబ సభ్యుల అండదండలు ఆర్టీసీ ఉద్యోగులకు ఉండాలని భావించి ఉద్యోగులు క్షేమంగా ఉండాలంటే వారి కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యపరంగా బాగుండాలని ఉద్దేశంతో ఆర్టీసీలో పనిచేసే ఉద్యోగుల స్పౌస్ లకు ఆర్టిసి ఎండి సజ్జనార్ ద్వారా ఆదేశాలు తీసుకొని హనుమకొండ డిస్పెన్సరీ ఆర్టీసీ డాక్టర్ల ద్వారా వారికి మంచి ట్రీట్మెంట్ ఇప్పించడం జరిగింది. ఉద్యోగులు కూడా రీజనల్ మేనేజర్ చొరవకు హర్షం వ్యక్తం చేశారు. అంతేగాక తాజాగా డిపోలలో ఆర్టీసీ ఉద్యోగులకు వృత్తి పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వారి




సలహాలను సూచనలు అందించాలని వారికోసం వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ప్రత్యేక సలహాలు, సూచనల బాక్స్ ను ఏర్పాటు చేశారు. ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నప్పుడు ఉద్యోగపరమైన సమస్యలు డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లాలని, ఒకవేళ తీసుకువెళ్లిన సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. దానిలో భాగంగానే రీజియన్ లలో ఉన్న తొమ్మిది డిపోల కార్మికుల కోసం ప్రత్యేకంగా సలహాలు, సూచనల బాక్స్ ను రీజనల్ మీద కార్యాలయంలో ఏర్పాటు చేశారు. కార్మికులు వారి యొక్క సలహాలను సూచనలను తను ఏర్పాటు చేసిన బాక్స్ లో వేస్తే ప్రతిరోజు బాక్స్ లో ఉన్న కార్మికుల సలహాల ఉత్తరాలను పరిశీలించి కార్మికులకు న్యాయం చేస్తానని అన్నారు. ఏది ఏమైనా అనతి కాలంలోనే ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేసిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను ను రీజియన్ లోని యావత్ కార్మిక వర్గం ధన్యవాదాలు తెలియజేస్తుంది.

## వినియోగదారుల్లో అయోమయ సందిగ్ధ స్థితి
## మాంసాహారుల్లో హలాలా ముర్దార్ నా ?

### ఇది అన్ని వర్గాలోంచి వస్తున్న ప్రశ్న

*(పరకాల ప్రభాత వార్త )*

మాంసాహార ప్రియులు వినియోగించే కోడి మటన్ షాపు వద్ద అయోమయ సందిగ్ధ పరిస్థితిని అనుభవిస్తున్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వేస్తున్న ప్రశ్న ఇది. మాకు ఫలానా దేవుడు ఉన్నాడని తెలుపుతున్నామంటున్నారు. ఈ మాంసాహారాలు హలాలా ముర్దార్ నా? అని అడిగిన వారిని అనుమానపు పక్షిలా పరిగణిస్తున్నారు. కొందరు మొహమాటు పడి అడిగితే, మరి కొందరు సంశయంలో అనుమానాన్ని నివృత్తి చేసుకుంటున్నారు. కొందరు మాంసాహారులు మటన్, చికెన్ హలాల్ చేయడానికి ఎవరూ లేకపోవడంతో వారే కోసి హలాల్ చేసిన కోడిలా డ్రెస్సింగ్ చేసి నమ్మించి విక్రయిస్తున్నారని సమాచారం. ముర్దార్ చేస్తే తల మొత్తం తీసేయకుండా ఫలాలు చేసిన కోడి లా తయారు చేస్తున్నారు. తలభాగం మొత్తం తీసేయకుండా హలాల్ చేసినట్లు నమ్మించడం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ఎవరైతే నేమి హలాల్,ముర్దార్ అయితే నేమి అని అనరు. అడిగినవారికి ఏదైతేనేమి విక్రయిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. పరకాలలో మాంసాహార భోజన,బిర్యానీ, బేకరీల్లో చికెన్ పప్ లు, పలు హోటళ్ల నడుపుతున్నారు. చాలా హోటళ్ల లో హలాల్ గాని చికెన్, మటన్ వంటకాలే విక్రయిస్తున్నారు. కొందరు మోసపూరితంగా నమ్మించి మతాన్ని,కులాన్ని పరిగణంలోకి తీసుకోకుండా వడ్డన చేస్తూ దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇది వివిధ మత వర్గాల విశ్వాసాన్ని వినాశనం చేయడమేనని విమర్శలు వస్తున్నాయి. కాగా హోటళ్ల లో, బార్ లలో, రెస్టారెంట్ల లో తినే కన్నా ఇంటి వద్దకే కోడిని గానీ , మేకను గానీ తీసుకువెళ్లి కోసుకొని, లేదా కోయించుకొని తినాలి అంటున్నారు. ఈ చర్యలపై సంబంధిత అధికారులు విచారణ జరిపించి సరైన రీతిలో విక్రయాలు జరిపించాలని భోజనా ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడిన కాంగ్రెస్ పార్టీలో చేరిక

**బిఆర్ఎస్ పార్టీని వీడి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ సమక్షంలో**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన రాయపర్తి మండల బిఆర్ఎస్ నేతలు**

*రాయపర్తి ఫిబ్రవరి10,ప్రభాత వార్త*

పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది ఎర్రబెల్లికి దెబ్బ మీద దెబ్బ.. నిన్న జడ్పీ కో అప్షన్ సభ్యులు ఎండి మాదర్.. నేడు జిల్లా నాయకులు బిల్లా సుదీర్ అనుచరుల పార్టీ మార్పుపై అయోమయంలో ఎర్రబెల్లి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక గాంధీభవన్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో జరిగింది. టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు గారు.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు.. ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారు.. బిల్లా సుధీర్ రెడ్డి గారికి, రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు గారికి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతి కి మారుపేరుగా నిలిచిందని, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడతానని అన్నారు..ఈ సందర్భంగా టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి గార్ల. నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్, వంటి నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీ ని మరింత ముందుకు తీసుకపోవలని అన్నారు. పార్టీ లో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు, పాలకుర్తి ప్రజలకు మా కుటుంబం అండగా ఉంటుంది అని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి గట్టిగా దెబ్బతీయలని అన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు..ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని, ప్రజలు విస్మరించిన దయాకర్ రావు తీరు మరల్లేదు అని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు, సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని తెలిపారు. పార్టీలో అందరికి సముచిత స్థానం కల్పిస్తాం అని అన్నారు..మా గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కాపాడుకుంటాం అని, కొత్తగా చేరిన వారికి అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో విజయఢంకా మోగించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, రాయపర్తి మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మిడియ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.







## షాబాన్ రంజాన్ పండగలకు ఏర్పాట్లు కోరిన మసీదు కమిటీ

*పరకాల ఫిబ్రవరి 10 (ప్రభాత వార్త )*

రాబోయే షాబాన్, రంజాన్ పండుగలను పురస్కరించుకొని కబరస్థాలలో, మసీదులలో ఏర్పాట్లు చేయాలని ఈ మేరకు మసీదు కమిటీ



సభ్యులు సోమవారం పరకాల పరపాలక సంఘం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన పరకాల ఆబాది కబరస్తాన్, ఈదుగా మసీదు వద్దగల కబరస్తాన్ ను సందర్శించి పరిశీలించారు. అలాగే మసీదు కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసోద్దీన్, ఉపాధ్యక్షుడు తాజోద్దీన్, కార్యదర్శి అజ్మతుల్లా షరీఫ్, కమిటీ సభ్యులు యాకూబ్ పాషా, అజహరోద్దీన్, ఇమ్రాన్, దర్గా షరీఫ్ పీఠాధిపతి మతిన్, మజీద్ కమిటీ మాజీ కార్యదర్శి మహమ్మద్ హాజీ, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## పరకాల లో విచిత్ర యాచన
## చిన్నారుల బిక్షాటన

*( పరకాల ప్రభాత వార్త )*

విచిత్ర వేషధారణలో నిరుపేద చిన్నారుల బిక్షాటన చేస్తున్న సంఘటన



సోమవారం పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద కంటపడింది. వారిని చూసిన జనం ఆశ్చర్యచకి తులయ్యారు. ఒళ్లంతా సోనిరి ( తెల్ల రసం) పూసుకొని దుకాణాల వద్దకు వెళ్లి భిక్షాటన చేయడం ఆకర్షణీయంగా మారింది.

## కరాటేతో ఆత్మస్థయిర్యం పెంపొందుతుంది

*దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

విద్యార్థులు కరాటేతో ఆత్మస్థయిర్యం పెంపొందుతుందని పాఠశాల చైర్మన్ నగబోయిన రవి అన్నారు. మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు కరాటేలో ఈ నెల 9న నర్సంపేటలో జరిగిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025న షోటోఖాన్ జపాన్ కరాటే పోటీల్లో 11మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, 5 సిల్వర్ మెడల్, 3 బ్రౌన్ మెడల్‌ను సాధించారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో, బోకేలతో ఘనంగా సన్మానించారు. కాగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ఎగ్జిగ్యూటివ్ ప్రిన్సిపాల్ మణికంఠ, ప్రిన్సిపాల్ స్రవంతి, పీఈటి దేవేందర్, కరాటే మాస్టర్ దుద్దె కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శా తం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో వెంటనే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధం చేయాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా బీసీలు అధికశాతం మంది ఎన్నికయ్యే అవ కాశాలున్నాయని, దీన్ని గండికొట్టేందుకు ఎవరైన యత్నిస్తే బీసీలు సంఘ టితంగా సమరం సాగించడంతోపాటు యుద్ధమే అని హెచ్చరించారు. బీసీల రాజకీయ ప్రయోజల కోసం అసెంబ్లీని సమావేశపర్చి బిల్లును ఏకగ్రీవంగా అమోదించి యుద్ధప్రాతిపదికన అమలు చేసేం దుకు ప్రభుత్వపరంగా చర్యలకు ఉప క్రమించాలని కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను పోలిటికల్ డైవర్షన్ చేస్తున్నా రని, దీన్ని నుంచి తప్పించునేందుకు యత్నిస్తున్నారన్నారు. సర్కార్ కను క అమలు చేయకపోతే బీసీలు ఏకమై పోరాడుతారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం టికెట్లు ఇస్తామని చెబుతున్నారు. ఇది బీసీలకు ఏమాత్రం అమోదయోగ్యం కాదు.. అసెంబ్లీలో బిల్లు అమోదించి చట్టబద్ధత కల్పించాలని తమ ప్రధాన డిమాండ్ అని పేర్కొన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీల అవకాశాలను కొల్లగొట్టేందుకు కొన్ని శక్తులు యత్నిస్తున్నాయని, కులగణన ప్ర క్రియలో బీసీల జనాభా తగ్గించారని, దీన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా అంగీకరించేదిలేదు. వాస్తవా లను నిగ్గ తెల్చేందుకు సమగ్ర సమీక్ష జరపా లని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కుల గణనలో అవాస్తవాలు, ఆ శాస్త్రీయంగా ఉం దని, వాస్తవాలకు దూరంగా, తప్పుల తడకగా బీసీ జనాభాను తగ్గిం చారన్నారు. ఈ కారణంగా అనేకమంది బీసీలు సర్పంచీలు, ఎంపీటీసీ లు, జెడ్పీల ఎన్నికయ్యే అవకాశాలు కోల్పోయారని పేర్కొన్నారు. కుల సర్వే గణాంకాలను తక్షణమే సమీక్షించి పూర్తి స్థాయిలో పారదర్శకం గా నిర్వహించి గణాంకాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపకులాలకు న్యాయం చేయాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేష్**

**ఎస్సి ఉప కులాలను గుర్తించి నందుకు వర్గీకరణ ను స్వాగతిస్తున్నాం**



**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శీది వర్గీకరణ విధానం ద్వారా మమ్మల్ని మరింత వెనుకకు నెట్టి వేసి, మాకు తీవ్ర అన్యాయాన్ని, ఆవేదనను మిగిల్చింది. మాల మాదిగ కుల లా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన గోసంగీ కులాన్ని కేవలం 23.351 జనాభాగా చూయించడం చాలా బాధాకరం ప్రభుత్వం 2011 లెక్కలు పరిగణన లోకి తీసుకున్నప్పుడు 2024 లో కులగణన ఎందుకు చేశారు.. తీది లకు కొత్తలెక్కలు, శీది లకు పాత లెక్కలు ఎందుకు? జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ కు అన్ని ఉపాకులాలలు మాల, మాదిగాలతో సంభందం లేకుండా ప్రత్యేక విభాగం లో ఉంచమని కోరాము.. కానీ కమీషన్ అందుకు భిన్నంగా వ్యవహారించింది ఎవరి ప్రయోజనం కోసం..? ఉపాకులాలు మాల మాదిగల్తో సమానంగా పోటీ పడగలరా.... అటువంటప్పుడు వారితో ఎందుకు చేర్చారు..? మా జానాభా ఆధారంగా మా వాటా ఇవ్వకుండా ఎందుకు మా గొంతు నొక్కారు..?2024 లెక్కలు ఎందుకు బహిర్గతం చేయలేదు..? సుప్రీం కోర్టు నిబంధనలకు అనుగుణంగా కమీషన్ నడుచుకుంటే... ఉద్యోగ, రాజకీయ రంగాలలో మా స్థిగతులను, వెనుక బాటు తనాన్ని ఎందుకు పరిగణన లోకి తీసుకోలేదు...? శ్లీ ఉపకులలకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 2024 జనాభా లెక్కల ప్రకారం మా గోసంగీ కులానికి న్యాయం చేయాలని ప్రభుత్వం కోరుతున్నాం మాల మాదిగ లతో పోటీ పడే స్థితి కి ఇంకా ఉపకులలు ఎదగలేవని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాం.

# ఆదివాసీ శాండ్ సొసైటీ సంక్షేమ జిల్లా కమిటీ ఏక గ్రీవ ఎన్నిక

**నూతన ఇసుక విధానం లో సొసైటి ల అభిప్రాయం తీసుకోవాలి..**

**పెసా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించబోము..**





**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం),ప్రభాతవార్త:** వాజేడు వెంకటాపురం మండలాల ఇసుక సొసైటిల సమావేశం ముర్రవానిగూడెం లో ముర్రం రామలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఆదివాసీ ఇసుక సొసైటీ ములుగు జిల్లా అధ్యక్షులు గా ముర్రం రామ లక్ష్మి ఉపాధ్యక్షులు గా కోరం సావిత్రి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ముర్రం రామ లక్ష్మి రెండు మండలాల సొసైటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం పైన ప్రధానంగా చర్చ జరిగినట్లు ఆమె తెలిపారు. నూతన ఇసుక పాలసి లో ఆదివాసీ ఇసుక సొసైటీ ల అభిప్రాయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఎన్నో ఏళ్లుగా దోపిడీ కి గురి అవుతున్నామని అన్నారు. కారు చౌకగా ఇసుకను తరలిస్తూ సొసైటీ లకు చిల్లర వేస్తున్నారని మండిపడ్డారు. 2013 లో నిర్ణయించిన 220 రూపాయలతో ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కిబిక్ మీటర్ కి వెయ్యి రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పట్టా ల్యాండ్స్ రద్దు చేయాలని వీటి వళ్ళ ఆదివాసీలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం తెచ్చే క్లస్టర్ విధానం సొసైటీ లకు నష్టం కలిగించే అవకాశం ఉండన్నారు. నూతన ఇసుక పాలసి లో సొసైటి ల ప్రాధాన్యత పెంచాలని పేర్కొన్నారు. పెసా చట్టాన్ని ఉల్లంఘించేలా ప్రభుత్వ విధానం ఉంటే ఉపేక్షించ బోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో రెండు మండలాల ఇసుక సొసైటి ల సభ్యులు పాల్గొన్నారు..

# పింగిలి శ్రీపాల్ రెడ్డి నామినేషన్ తరలి వెళ్ళిన ములుగు పిఆర్టియు నాయకులు

*ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*

పిఆర్టియు సంఘం నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి నల్గొండ జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ వేసేందుకు ములుగు జిల్లా అధ్యక్షుడు వేంకపురెడ్డి ఆధ్వర్యంలో పిఆర్టీయు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తల్లి వెళ్ళిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, నాయకులు ఆడిచర్ల రాజయ్య తదితరులు ఉన్నారు.



# ములుగు వార్త

## వార్తా కథనానికి స్పందన.. ప్రధాన కాలువలో పేరుకు పోయిన మట్టి తొలిగింపు..



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,** రైతన్నల సాగు నీటి కష్టాలు అనే కథనం సోమవారం వార్త పత్రికలో వెలుబడిన విషయం పాఠకులకు విధితమే. పాలెం వాగు ప్రాజెక్ట్ కాలువలో పేరుకుపోయిన మట్టి కారణంగా దిగువ ఉన్న ఆయకట్టు రైతులకు నీళ్ళు రావడం లేదు. పదిహేను రోజులుగా రైతులు సాగు నీటి కష్టాలపడుతున్న వైనంపై వెలుబడిన వార్త కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం యంత్రం సహాయంతో కాలువలో పూడిన మట్టిని తొలిగించారు. దీనితో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత మట్టి తొలగింపుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఏటా పూడిక తో సాగు నీటి సమస్య రాకుండా ఉండేలా సమస్య పరిష్కరించాలని రైతులు కోరారు. సమస్యని ఉన్నతాధికారుల దృష్టికి చేరవేసిన ప్రభాత వార్తకి ధన్యవాదాలు తెలిపారు.



## రోగులను పరామర్శించిన గోవింద నాయక్

*ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :*



ములుగు సివిల్ హాస్పిటల్ లో వివిధ కారణాలతో బాధపడుతున్న పేషంట్ దగ్గరికి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ వెళ్లి వారిని పరామర్శించి ములుగు సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ ను కలిసి పేషంట్ బాధపడుతున్న కారణాలు వారికి చెప్పి వారిని పరామర్శించడం జరిగింది. సివిల్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధ పడుతున్న పేషంట్లను ధైర్యం చెప్పడం జరిగింది. సూపరిండెంట్ కూడా వారి పట్ల సానుకూలంగా స్పందించి వారికి ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది.

# నేతకాని కులానికి ప్రత్యేక కోటా మరియు కేటగిరి కేటాయించాలి

**నేతకాని కులహక్కుల పరిరక్షణ కమిటీ.**

**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఏటూరు నాగారంలో తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేతకాని కుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కుల వర్గీకరణ చేయడం జరిగింది. ఈ కుల వర్గీకరణ మా నేతకానిలకు తీవ్ర అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్సీ నేతకాని సామాజిక వర్గం 1,33,000 జనాభా ఉందని పేర్కొనడం జరిగింది. కానీ ఇది వాస్తవం కాదు, మా నేతకాని జనాభా ములుగు జిల్లాని ఉదాహరణగా తీసుకున్నట్లయితే మంగపేట మండలంలో 4000 జనాభా, ఏటూరునాగారం మండలంలో 7000 జనాభా, కన్నాయిగూడెం మండలంలో 7000 జనాభా, వాజేడు మండలంలో 7000 జనాభా, నూగురు వెంకటాపురం మండలంలో 7000 జనాభా, తాడువాయి మండలంలో వెయ్యి జనాభా, గోవిందరావుపేట మండలంలో 700 జనాభా, ములుగు మండలంలో 400 జనాభా, ములుగు వెంకటాపురంలో 5000 జనాభా, సుమారుగా 40,000 జనాభా ఒక్క ములుగు జిల్లాలోనే ఉంది అంటే ప్రభుత్వం



ఒక్కసారి ఆలోచన చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీగా బెల్లంపల్లి నియోజకవర్గం, చెన్నూరు, మందమర్రి, గోదావరిఖని, మంచిర్యాల, జగిత్యాల, భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం, కాగజ్ నగర్ వివిధ ప్రాంతాలలో మొత్తం జనాభా 18 లక్షలు పైచిలుకే, దరిదాపు ఈ నేతకాని ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్నారు. దీని పై ప్రభుత్వం మరొక సారి ఆలోచన చేసి, మా నేతకాని ప్రజానీకాన్ని రీ సర్వే చేసి మా నేతకాని సమాజానికి న్యాయం చేయ గలరు. ఈ ఎస్సీ వర్గీకరణ మూడు విభాగాలు చేశారు. దానిలో మా నేతకాని సామాజిక వర్గాన్ని మూడవ కేటగిరీలో చేర్చడం వలన పూర్తి స్థాయిలో మా నేతకాన్ని ప్రజలు అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. మూడో కేటగిరీలోకి చేర్చడం వలన మా నేతకాని సమాజానికి అభివృద్ధి గాని, సంక్షేమ ఫలాలు కానీ అందే అవకాశం లేదు కావున నేతకాని కులానికి ప్రత్యేకమైనటువంటి ఒక కేటగిరీని కల్పించండి. అప్పుడు వారికి న్యాయం జరుగుతుంది తప్ప ఇప్పుడు చేసినటువంటి వర్గీకరణను అలానే ఉంచినట్లయితే తీవ్ర నష్టానికి గురి కావడం జరుగుతుంది. పూర్తి స్థాయిలో దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేసి మా నేతకాని జనాభాకి తగ్గట్టు వారికి రిజర్వేషన్లు కల్పించి, తగు న్యాయం చేయగలరని,అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మా నేతకాని సమాజానికి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి హామీని ప్రభుత్వం తక్షణమే మాకు మంజూరు చేసి, మా నేతకానిలా పక్షాన నిలబడి మాకు న్యాయం చేయండి అని ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బక్కయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు| డిగొండ కాంతారావు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు, రాష్ట్ర నాయకులు కొండగొలర్ల పోచయ్య, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి బోజరావు, బసారికరి నాగార్జున్, జిల్లా నాయకులు సునరికాని శ్రీరాములు, జనగం శనేశ్వర్ రావు, కుమ్మరి వెంకట్, కావిరి రాంబాబు, సోదరి వెంకటేష్, కుమ్మరి సంతోష్, జాడి నరేష్, బెడిక లక్షమయ్య మరియు వివిధ మండలాల నేతకానీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.




## మేదరులకు బతుకు కష్టాలు ఇంకెన్నాళ్లో,,,?

**చేతుల కష్టాలపైనె తెల్లారు తుంది,**
**ఏ ప్రభుత్వం వచ్చినా మేదరులకు ఆదుకునేదెవరు**
**రెక్కాడితె గానిడొక్కనిండని బతుకులు.**



**తాడ్వాయి ప్రభాతవార్త (10ఫిబ్రవరి)** రెక్కాడితె గాని డొక్కనిండని మెదరుల బతుకులు తెల్లారి పోతున్నాయి. ఏజెన్సీ గ్రామాలలో నివశిస్తున్న మెదరులు అడవితల్లిపై ఆదారపడి బతుకుతున్నారు. అడవిలో లభించె వెదురు, ముష్టిక తీగ ను ముక్కలుగ చేసి బుట్టలు, జల్లిగంపలు, శాటలు,దాన్యంపోసె గుమ్ములు, తడికెలు, మనకు నిత్యజీవితంలొ ఉపయేగ పడేవస్తువులను తయారు చేస్తారు. వాటిని గూడెంలలో తిరిగి విక్రయించు తుంటారు.ఆవస్తువులను అమ్మిన డబ్బులతొ ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుంటారు. నిత్యవసర వస్తువులను తెచ్చుకుంటారు. ఈవిదంగా తెల్లారిపోతుందని అంటున్నారు. జిల్లావ్యక్తంగా మండలాల్లొ మెదరులు గ్రామానికి రెండు, ఒకటి, మూడు ఈవిధంగా నివశీస్తున్నారు. ప్రభుత్వ పథకాలు ఎప్రవేశ దరిచేరలేదు. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా మాకు ఏప్రయేజనం అందడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని కాటాపురం పక్కనె గల ఐలాపురంలొ ఒకకుటుంబం ఉంది. నాలుగు సంతానం ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. తల్లిదండ్రులు చేతుల కష్టంతోనె ఇద్దరు కుతుర్లను చదివించి ప్రయేజికులను చేశారు. వివాహంచేసి పంపించారు. ఇద్దరు కుమారులో ఒకరికి వివాహం చేశారు. మరొక కుమారుడు ఉన్నతచదువులు చదివినా ఉద్యోగం రాలెదు. ప్రభుత్వపథకాలు ఏమిదరి చేరలేదని ఆవేదన చెందుతున్నారు. రెక్కాడితే కానిడొక్కనిండటం లేదంటున్నారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలి

**స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎండగట్టాలి,**
**కార్యకర్తలు సమన్వయంతో ముందడుగు వెయ్యాలి,,**
**స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి,**
**పని చేసే ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం ఉంటుంది,**
**ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి**

**తాడ్వాయి ప్రభాతవార్త (10ఫిబ్రవరి)** ఈరోజు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తాడ్వాయి మండల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరై మాట్లాడారు కాంగ్రెస్ ఇచ్చిన అమలుగాని ఆరు గ్యారంటీలు 420 హామీలను గ్రామాలలోని ప్రజలలో ఎండగట్టాలి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీని కుడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికలు ఏప్పుడు వచ్చిన అత్యధిక స్థానాలు విజయం సాధించేల కృషి చేయాలన్నారు. కస్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో మండల సమన్వయ కమిటీ సభ్యులు దుర్గం రమణయ్య, దిడ్డి మోహన్ రావ్, కాకా




లింగయ్య, రాంసాహాయం శ్రీనివాస్ రెడ్డి, రేగా నర్సయ్య, ముంద్రతి రాజమోళి, పాయం నర్సింగారావ్, కొండూరి నరేష్ మహిళా అధ్యక్షురాలు సోమా నాగక్క, జాగృతి అధ్యక్షురాలు పుర్రి స్వరూప, మహిళా నాయకురాలు ఇర్ప విజయ, యూత్ అధ్యక్షులు కోట సురేష్ మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామకమిటి అధ్యక్షులు ఉద్యమకారులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం కోసం నిరసన కార్యక్రమాలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

గ్రామాన్ని కాపాడుకునేందుకు పార్టీలకతీతంగా గ్రామస్తులు ఏకమై నిరసన తెలిపిన సంఘటన మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో సోమవారం నెలకొంది. గతంలో పాతముగ్ధుంపురం గ్రామపంచాయతీ నర్సంపేట మండలంలో కలువడంతో వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తిరిగి సొంత మండలం చెన్నారావుపేటలోనే కలుపాలంటూ నానా అవస్థలు ఎదుర్కొన్నారు. కాగా ఇటీవలే ఎంపిటిసి ఎన్నికల్లో భాగంగా చెన్నారావుపేటకు చెంతనే ఉన్న పాతముగ్ధుంపురం దూరంలో ఉన్నటువంటి గురిజాల గ్రామంలో కలువడంతో వారు మండిపడుతున్నారు. దీనికి నిరసనగా గ్రామస్తులు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. గురిజాల వద్దు చెన్నారావుపేట ముద్దు అంటూ నినాదాలు ఇచ్చారు. చెన్నారావుపేటలోనే కలిపి రెండవ ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం విషయం తెలుసుకున్న ఎస్ఐ హరీష్‌రెడ్డి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి శాంతింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని చెన్నారావుపేటలో కలపడమే ఏకైక లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల సదయ్య, ఆకుల మనోహరస్వామి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్, ఉపాధ్యక్షులు పోలెపల్లి రమేష్, నాంపల్లి మల్లయ్య, పటాన్‌వలీ, నాగులు, సుంకరి సాంబయ్య, శ్రీధర్, యాకుబ్, వేములపల్లి కొమురయ్య, మచ్చిక వసంత, లక్ష్మి, కల్వచర్ల సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఆరోగ్యమె లక్ష్యంగా పనులు

**జాతర ఏరియాల్లో ముమ్మ రంగా పారిశుద్యం పనులు,**
**జాతరను ఎనిమిది క్లష్టర్లుగా కూలీల ఏర్పాటు**
**పనులను పరశీలించిన డి ఎల్, పీ ,ఓ దేవరాజ్**

**తాడ్వాయి ప్రభాతవార్త (10ఫిబ్రవరి)** భక్తుల ఆరోగ్యం లక్ష్యంగా మేడారంలో పనులు సాగుతున్నాయి.మినిజాతర ఎల్లుండే ఈక్రమంలో ముందస్తుగా డి,ఎల్ పి,ఓ మేడారంలో చేపట్టిని పారిశుద్య పనులను పరశీలించారు. గద్దెలఎరియా, జంపన్నవాగు, రెడ్డిగూడెం, ఆర్టీసి వైజంక్షన్, చిలకలగుట్ట ఏరియాలలో చెత్త,చెదారాన్ని ఏరివేత పనులు చేపట్టారు. రోడ్లకు ఇరువైపుల బ్లీచింగు పౌడర్ చల్లడం, దుర్వాసన రాకుండా ఫీనాయిల్ స్ప్రే చేయించడం వంటిపనులు చేస్తున్నారు. ఈపనులను ఎం,పి ,ఓ శ్రీదర్ రావు పంచాయతీ కార్యదర్శి సతీష్ పనులను చేపిస్తున్నారు జాతర ఏరియాలొ చేపట్టిన పారిశుద్య పనులు బాగాచేస్తున్నారని, కలెక్టర్ దివాకర్ రెండుదపాలుగా సందర్శించిన క్రమంలొ పరశీలించి అభినందించారు. మినిజాతర లొపారిశుద్య పనులు బాగాఉన్నాయని భక్తులు కూడహర్షం వ్యక్తం తెలుపుతున్నారు. రోడ్లపై దుమ్ములేవకుండా ఏరియాకు ఒకట్రాక్టర్ ఏర్పాటు చేశారు. నీళ్లుచల్లుతు వెల్లుతుండగా ఇద్దరు జి,పి కార్మికులు నీళ్లను రోడ్లు తడిసే విదంగా పనులుచేపట్టడం బాగుందంటున్నారు. విద్యుత్ వెలుతురులో పగలెకాకుండా రాత్రి సమయంలొ కూడ పనులుచేయించడం బాగుందని జిల్లాఅధికారులు ప్రశంసిస్తున్నారు. భక్తులు బాగుండాలని ఆహర్నిషలు కృషిచేస్తు, కష్టపడటం ఈసారి మినిజాతర పనులు చక్కగా చేపట్టారని జాతరకు వచ్చిన వారంతా అంటున్నారు. కార్యదర్శి, డి,పి,ఓ,కారోబార్ లు క్లష్టర్ల వారిగా కూలీలతొ పనులుచేపిస్తున్నారు. ప్రతీఏరియాను కూడ జిల్లాఅధికారి పరశీలించారు.



# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఫిబ్రవరి 10 (ప్రభాత వార్త )*

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం గీసుకొండ మండలం ఊకల్ క్రాస్ రోడ్డులోని ఎస్ ఎస్ గార్డెన్ లో సంగెం గీసుగొండ మండలాలు, 15,16,17 డివిజన్



పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ,టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ఎన్నికల హామీలైన 6 గ్యారంటీలతో పాటు, సమగ్ర కుల గణనతో పాటు 50 రోజుల పాటు ఇంటింటి సర్వేలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 4 పథకాలను అమలు చేసిన విషయాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. పదేళ్లు పాలనకు దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరో 4 ఏళ్ల పాటు కష్టపడి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తల పనితీరును బేరీజు వేసుకుని వారికి అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కల్పించనున్నట్లు తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల తరహాలో పార్టీ శ్రేణులు అందరూ ఏకతాటిపై నిలిచి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులను, కార్యకర్తలను పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత-ముగ్గురి అరెస్టు

*కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

కేసముద్రంలోని ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ముగ్గురు వ్యక్తులు అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు కిలోల గంజాయిని పట్టుకున్నట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు. ఈమేరకు సోమవారం కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ మురళీధర్‌రాజు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారని వారి నుండి రూ. లక్ష విలువైన నాలుగు కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితులు మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన బానోతు హరినాథ్, బయ్యారం మండలం బాల్యాతండాకు చెందిన గుగులోతు చరణ్, మరిపెడ మండలం గమ్యతండాకు చెందిన లూనావత్ ప్రవీణ్‌కుమార్‌లపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరు ముగ్గురు ఒడిస్సాకు చెందిన నబీన్ ప్రధాన్ అనే వ్యక్తి వద్ద ఈ గంజాయి ఖరీదు చేసుకొని కేసముద్రం చేరుకొని వాహనం కోసం ఎదురు చూస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయి రవాణాదారులను చాకచక్యంగా పట్టుకున్నందుకు గాను తనతో పాటు ఎస్ఐ మురళీధర్‌రాజు, పిసిలు నరేష్, రామకృష్ణ, చంద్రయ్య, మధులను జిల్లా ఎస్పీ అభినందించినట్లు సిఐ తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## - ప్రతీకార్యకర్త శక్తివంచనలేకుండా కృషిచేయాలి

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండాఎగరాలని, అందుకు ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. సోమవారం నియోజకవర్గంలొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల సమన్వయ కమిటీ సభ్యులు జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులతో నియోజకవర్గ అభివృద్ధి మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన. రిజర్వేషన్లు అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకున్నాను దీనిని ప్రతి ఒక్కరూ సమర్థించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కులగణన విషయంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలు కాంట్రావర్సీ చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు, దీనిని సమర్థవంతంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదని, కనీసము మార్చి 15 లోపల స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలను ప్రతిపక్ష పార్టీలు తప్పుపట్టే ప్రయత్నం చేస్తున్నాయని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇప్పుడున్న రిజర్వేషన్లు మారకపోవచ్చు అని ఎందుకంటే గతంలో చేసిన చట్టం ప్రకారం రెండు పర్యాయాలు రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా పంచాయతీరాజ్ చట్టం చేశారని వెల్లడించారు. రిజర్వేషన్లు మార్చాలంటే కొత్త చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంటుందని దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని పేర్కొన్నారు. మండలాలలో ఉన్న సమన్వయ కమిటీలు అనుబంధ సంఘాలను కలుపుకొని పోవాలని సూచించారు. సమన్వయ కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు అన్ని అనుబంధ సంఘాలను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య త్వరలోనే రోజుకు రెండు మండలాల సమన్వయ కమిటీలతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఏ మండలానికి సంబంధించి ఆ మండల కేంద్రంలోనే కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించి ఎస్‌డిఎఫ్, ఎస్సిపి, ఈజిఎస్ ద్వారా మంజూరు అయిన పనుల వివరాలను మండలాల వారిగా మీకు అందజేస్తాను. అలాగే పంచాయతీరాజ్ నుండి నాలుగు రోడ్లు శాంక్షన్ అయ్యాయి. అలాగే ఆర్ అండ్ బి నుండి కూడా 120కోట్లు మంజూరు రావాల్సి ఉంది ఎన్నికలు అయిపోగానే వీటన్నిటికీ కూడా మంజూరు వస్తుంది. ఒక ఏడాది కాలంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వెయ్యి కోట్ల నిధులు తెచ్చుకున్నామని వివరించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతిఏకరాకు సాగునీరు అందిచ్చేందుకు కృషి చేస్తున్నానని, ఈ యాసంగిలో రైతులు వేసిన పంటలను కాపాడే బాధ్యత, వాటికి సాగునీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. సర్వే ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థుల ఎంపిక ఉంటుందని విజయ అవకాశాలే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తాయని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక బాధ్యత మీదే వారిని గెలిపించే బాధ్యత కూడా మీదేనని నాయకులకు సూచించారు. పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వం బలంగా ఉంటుందని ప్రభుత్వం బలంగా ఉంటేనే మనందరం బలంగా ఉంటామని అన్నారు. మనందరం సమన్వయంతో పని చేద్దాం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమన్వయ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి ఇసుక అక్రమరవాణాదారులపై చర్యలు తీసుకోవాలి

*జనగామ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామ శివారులోగల వాగు నుండి గ్రామానికి చెందిన కొంతమంది కలిసి ఇసుక మాఫియాగా ఏర్పడి రాత్రి సమయంలో జేసీబీ,ట్రాక్టర్ ల సహాయంతో ఇసుక అక్రమ రవాణాకు పాలపడుతున్నరని వారిపై అధికారులు చర్యలు తీసుకోని భూగర్భ జల



వనరులను కాపాడాలని కోమల్ల గ్రామానికి చెందిన బొల్లపల్లి శ్రీనివాస్ జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మాన్సూరికి పిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోమల గ్రామంలో కొంతమంది కలిసి గ్రామ శివారులోని వాగు నుండి ప్రతి సంవత్సరం అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారని అయన ఆరోపించారు. గత సంవత్సరం కూడా ఇలాగే ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టుకున్న పోలీసులు వారిపై కేసులు నమోదు చేసిన ఇస్కామాఫి ఆగడాలు తగ్గడం లేదని తెలిపారు.దీంతో ఇదే అదునుగా భావించిన ఇసుక మాఫియా రెచ్చిపోయి అర్ధరాత్రి సమయంలో మళ్లీ అదే విధంగా జేసీబీ, ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై సంబంధిత అధికారులు స్పందించి వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేసి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అయన కోరారు.

# ఆలయ అభివృద్ధికి పలువురు విరాళాలు

*నర్మెట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతిపురాతన శివాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఈసందర్భంగా గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ రూ.75లక్షల అంచనావ్యయంతో భక్తుల సహకారంతో పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో గంగం నిర్మల-పాపిరెడ్డి రూ.1.50లక్షలు, కొన్ని అంజలి-తిరుపతి రూ.50వేల116లు, గోపగోని రేణుక-శోభన్‌బాబు రూ.50వేల 116లు, మహేశ్వరం స్రవంతి-రాధాకృష్ణ రూ.30వేల 016లు, జాంబవ మాదిగ సంఘం రూ.20వేల 016లు, బైరోజు ఉప్పలయ్య కుమారులు రూ.10,016లు, నర్రాపావని వెంకటరమణారెడ్డి రూ.10వేల 116లు, గాజుల తన్మయి రూ.10వేల116లు, నేరేళ్ల స్రవంతి-సురేందర్ రూ.5వేల016లు, పోతిరెడ్డి అనిత-శ్రీనివాస్ రూ.5,016లు కొంచెం ఆంజనేయులు రూ.5,016లు, ముదిగొండ శ్రీహరి దంపతులు రూ.5,016లు, నర్మెట పెయింటర్స్ రూ.5,016లు సోమవారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈసందర్భంగా సీఐ ముస్కో అబ్బయ్యను ఆలయ కమిటీ సన్మానించింది. కార్యక్రమంలో జంగిటి అంజయ్య రంగరాజు, వెంకట రమణారావు, విద్యాసాగర్‌రావు, చల్ల మల్లయ్య, గూడసేనారెడ్డి, గంగం రఘుపతి రెడ్డి, సంపత్ రెడ్డి, ప్రజ్ఞాపురం శ్రీధర్, గోపగోని యాదగిరి, శ్రీ గొపగోని శ్రీధర్, గడ్డం నరసయ్య, మల్లయ్య, శివరాత్రి మహేష్, మేకల పెద్దాపురం, వేముల రామచంద్రం, దన్నారపు మురళి, చిర్ర వెంకటరెడ్డి, పల్లెప్రభుదాస్, కొండ బాలయ్య తదితరులు పాల్గొన్నారు





# జిల్లాలో ఆహారం భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

వరంగల్ కలెక్టరేట్ :జిల్లాలో ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం కలెక్టరేట్లో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, అలాగే వ్యాపారాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, ఆహార పదార్థాలతో వ్యాపారాలు చేసేవారు నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఆహార భదత నిబంధనల గురించి ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైనది తయారు చేసి విద్యార్థులకు అందించాలని, తప్పనిసరిగా ఉపాధ్యాయులు భోజనం చేసి ఆహార నాణ్యతను పరీక్షించాలని చెప్పారు. అంగన్వాడీల్లో, అందించే పౌష్టికాహారం, పాలు, గుడ్లు తదితరవి, ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఆహార వ్యాపారం చేసే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఎస్ డిఓ కిష్టయ్య, జిల్లా పరిశ్రమల అధికారి సాలమాన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి పాల్గొన్నారు.



## మామిడి తోటకు నీటి యాజమాన్యమే కీలకము:

### జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశం

భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

మామిడి తోట పూత దశలో ఉన్నప్పుడు నీటి యాజమాన్యమే కీలకమని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశం సూచించారు. సోమవారం రోజున మాణిక్యపూరు గ్రామంలో పండ్లతోటల పెంపకం పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సుస్మిత ముఖ్యఅతిథిగా హాజరై ఈ వారు మాట్లాడుతూ రైతులు పండ్లతోట పెంపకంపై అధిక దిగుబడి పొందేందుకు సమగ్ర యాజమాన్య పద్ధతులు, నాణ్యత ప్రమాణాలు పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూమిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు గడ్డి దోమ ఎక్కువగా ఉంటుందని, నిక్కుడు పురుగు, తేనెమంచు పురుగు, బూడిద రోగం, తామర, పక్షి కన్ను తెగులు, లాంటి సమస్యలతో దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని, ఈ సమస్యలపై సస్యరక్షణ చర్యలు నివారణ ఉపాయాలు పాటిస్తే దిగువాడు పెంచవలసింది రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసిఆర్సి ఏవోలు శ్రీనివాస్ ,అచ్యుత్ రెడ్డి, స్వామి రావు, ఫీల్డ్ ఆఫీసర్లు రవివర్మ, ఏఈఓ లు నాగరాజు అర్జున్ పండ్ల తోటల పెంపక రైతులుతదితరులు పాల్గొన్నారు





## వంగర గురుకులం ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

### సౌకర్యాలు సరిగా లేవని అగ్రహం

### ఎమ్మార్వో కార్యాలయంలో డాటా ఎంట్రీ పరిశీలన

భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త;

మాజీ ప్రధాని పీవీ స్వగ్రామ బాలికలగురుకుల పాఠశాలను అనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డ్ డేటా ఎంట్రీ లో మండల లోని2 వేల పైన ఎంట్రీ అయిన రేషన్ కార్డ్ అప్లికేషన్ లను అడిషనల్ కలెక్టర్ పరిశీలించిన అనంతరం వంగర గురుకుల పాఠశాలలోని వంట గదిని పరిశీలించి నేల మీద కూరగాయలను నిల్వ చేయడంపై, తాగునీటి అపరిశుభ్ర పరిసరాల్లో ఉండడంతో వేరే ప్రదేశంలో పెట్టాలని, హాస్టల్ పరిసరాలు, డార్మెట్లో విద్యుత్తు సౌకర్యాలు సరిగా లేకపోవడంతో ఇంచార్జ్ ప్రిన్సిపల్ పై అగ్రహ వ్యక్తం చేస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్చరించారు. ప్రతిరోజు విద్యార్థుల కు పెట్టె ఆహార పదార్థాలు నియమాల పట్టికను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భీమదేవరపల్లిఎమ్మార్వో ప్రవీణ్, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## జాతీయ షూటింగ్ క్రీడల్లో ఏ.ఎస్.ఐ సువర్ణకు కాంస్య పతకం

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

జాతీయ షూటింగ్ క్రీడల్లో ఛాంపియన్ షిప్ పోటీల్లో మహిళా ఏ.ఎస్.ఐ సువర్ణ కాంస్య పతకాన్ని సాధించింది. ప్రస్తుతం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న సువర్ణ గత డిసెంబర్ 15 తేది నుండి 31తేది వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లో నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జరిగిన 67 జాతీయ షూటింగ్ క్రీడల ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొన్న సువర్ణ 50 మీటర్లు ప్రోన్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ పోటీల్లో అంతర్జాతీయ క్రీడాకారులతో పోటీపడిన సువర్ణ 600లకు 581 పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసి సువర్ణను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.






## స్నేహితుల ఆర్థిక సహాయం

భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

గట్ల నర్సింగాపూర్ గ్రామంలో మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం రోజున గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల అడ్డగట్ల శ్రావణ్ ఆకస్మికంగా మృతి చెందడంతో మృతుడు చదివిన పాఠశాల యొక్క స్నేహితులు, బోధించిన ఉపాధ్యాయులు కలిసి మృతుడి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసి భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణదేవరాయ స్కూలు స్నేహితులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## దొడ్డికొమురయ్య విగ్రహం భూమిపూజ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలిఅమరుడు రైతంగా సాయుధ పోరాటాయోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహం ప్రతిష్ఠాపన సందర్భంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం కురుమ సంఘం అధ్యక్షులు జూకంటి కిష్టయ్య, బేజాడి సిద్దులు, కురుమ సంఘం సభ్యులు అందరు పాల్గొన్నారు. అదేవిధంగా దొడ్డి కొమురయ్య విగ్రహం నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా ఏంటే శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. గ్రామ కురుమయూత్ అధ్యక్షులుగా కర్రే మహేష్ ను ఎన్నుకున్నారు.



## డ్యాంలోకి నీటిని విడుదలచేయించిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు సోమవారం బొమ్మకూరు పంప్‌హౌస్ నుండి కన్నబోయిన గూడెం డ్యామ్ లోకి బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న నీటిని విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, అల్వాల ఎల్లయ్య, మట్టి బాలరాజు, ఎండి.స్మైల్, కర్ణాకర్‌రెడ్డి. కరుణాకర్, అఖిల్, మాలశ్రీకాంత్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన భవన్‌కు స్థలాన్ని కేటాయించాలి

## - జయంతి ఉత్సవాలకు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ఆహ్వానం

*జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్ లో ఫిబ్రవరి 15వ తేదీన నిర్వహించనున్న ఉత్సవాలకు అతిథులుగా హాజరుకావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ లకు సేవాలాల్



మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామలో గిరిజన భవన్ కు సంబంధించిన జీవో కాపి వచ్చి ఉన్నదని, వెంటనే స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈసందర్భంగా కలెక్టర్ త్వరలోనే గిరిజన భవన్‌కు స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ అజ్మీర స్వామినాయక్, కోశాధికారి దారవత్ శంకర్ నాయక్, డాక్టర్ బాలాజీ నాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్ నాయక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు లకావత్ నరేష్ నాయక్, యూత్ అధ్యక్షులు కొర్ర రాజేందర్‌నాయక్, కాలురామ్ నాయక్, బానోత్ నవీన్ నాయక్, భూక్య వాసు నాయక్, బాణోత్ రవినాయక్, రమావత్ మీట్యా నాయక్, గూగులోత్ లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వాలపట్ల క్రియాశీలకంగా పనిచేయాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఈసందర్భంగా ప్రతీ ఒక్కరూ క్రియాశీలకంగా పనిచేసి మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేయించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీతారావు, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుకన్య మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌ను బలపరుస్తూ ప్రతీమహిళకు రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన పథకాలను వారికి వివరించే విధంగా పనిచేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికలల్లో మహిళలు రాణించాలని కోరారు. రాజకీయాల్లో మహిళలు అభివృద్ధి చెందాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి, బుట్టెడ్డి శ్రీలత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మున్నీబేగం, జిల్లా సెక్రెటరీ సక్కుబాయి, పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, జక్కుల రేణుక, పాలకుర్తి మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తారా, బచన్నపేట మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, పట్టణ మాజీ కౌన్సిలర్ వేమళ్ళ పద్మ, వార్డు అధ్యక్షురాలు ఉమ మహేశ్వరి, దేవేంద్ర,సుమతీ, ఉమా,రజియా,నవ్యశ్రీ, లక్ష్మీ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు. అనంతరంవ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేసి పదవులు పొందిన మహిళా నాయకురాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, డైరెక్టర్‌లు నామాల శ్రీను, భన్సీ నాయక్ పాల్గొని సన్మానించారు.



# సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

## - 10మంది విద్యార్థుల గైర్హాజర్

## - 408మంది విద్యార్థుల హాజరు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఎనిమిదవరోజు సోమవారం స్పెల్ 2 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జరిగిన పరీక్షలో మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 408మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా సోమవారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 184విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు కాగా, పరీక్షలకు 182మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవ సెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 234మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు గైరాజరు కాగా, 226మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండు సెషన్‌లలో కలిపి 418మంది విద్యార్థులకు గాను 10మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 408మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ జనగామ, నర్మెట పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ కరుణాపురం, ఘన్‌పూర్, జఫర్‌గడ్‌లోని ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

# రాష్ట్రస్థాయి సూర్యనమస్కారాల పోటీలు..

## ప్రథమ బహుమతి పొందిన హాసిని..

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

సూర్య నమస్కారాలు పోటీలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిని హాసిని సాధించింది. ఆదివారం సిద్దిపేటలో జరిగిన శత సహస్ర సూర్య నమస్కారాలు రాష్ట్రస్థాయి పోటీలలో అండర్ 25విభాగంలో బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామానికి చెందిన హాసిని 1232 రౌండ్స్ సూర్యనమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి గెలుపొందింది. 11 ఏళ్ల ఉన్న బాలిక హాసిని సిద్దిపేట కేంద్ర విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతుంది. తల్లిదండ్రులు




భార్గవి-గణేష్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరోవైపు యోగా శిక్షకుడిగా రాణిస్తూ తాను కూడా పోటీలలో పాల్గొని 760రౌండ్లు సూర్యనమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి 10వ స్థానంలో నిలిచారు. తండ్రీ కూతురు ఇద్దరు రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు మార్లు ముందంజలో నిలిచారు. అంతర్జాతీయస్థాయిలో రాణించడం తన లక్ష్యమని హాసిని వివరించారు. ఈసందర్భంగా ఆలింపూర్ మాజీ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్, కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతిభాస్కర్, కొడవటూరు దేవస్థానం కమిటీ డైరెక్టర్ మంతపూరి రాములు, గ్రామశాఖ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, పెదపాటి కరుణాకర్‌రెడ్డి, ఎండి నజీర్, పారుపల్లి పరమేశ్వర్, గ్రామస్తులు తండ్రి కూతురును అభినందించారు.

# 108అంబులెన్స్ తనిఖీ చేసిన క్లస్టర్ ప్రోగ్రాం అధికారూలు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను నల్గొండ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసిరుద్దీన్, జనగామ జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ తనిఖీ చేశారు. సందర్భంగా అంబులెన్స్ పరికరాలను వాటి పనితీరును పరిశీలించి, అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రోడ్ ఆక్సిడెంట్లు, గర్భిణీలు, పాముకాటు వంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులెన్స్‌లను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఎల్లవేళల సేవ చేయాలని సిబ్బందికి సూచించారు.వేసవి కాలంలో రాబోయే ఎండవేడి, డీహైడ్రేషన్ గురించి తగిన సూచనలు సలహాలు తెలియజేశారు. మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు వినియోగించుకోవాలి అని తగినటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి శిరీష, పైలెట్ సురేష్‌లకు వివరించారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# శామీర్‌పేట జడ్పీహెచ్‌లో జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

*జనగామ రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

జడ్పీహెచ్ఎస్ శామీర్‌పేటలో జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ పరీక్ష ఎఫ్‌పీఎస్‌టీ జనరల్ సెక్రటరీ బి.శ్రీనివాస చారి అధ్యక్షతన నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ సైన్స్ అధికారి ఉపేందర్, గౌరవ అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.చలపతి రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి 12మండలాల నుండి 35మంది విద్యార్థులు, 30మంది గైడ్ టీచర్లు పాల్గొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు 40మార్కులకు ఆన్లైన్‌లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ప్రథమ బహుమతిని జడ్పీహెచ్ఎస్ ఏడునూతులకు చెందిన అబ్బాస్ పొందగా, ద్వితీయ బహుమతిని లింగాలఘణపురంకు చెందిన టీజీఎంఎస్ విద్యార్థి సి.హెచ్.సంధ్యన, తృతీయ బహుమతిని కొడకండ్ల లోని టీజీఆర్ఎస్ అండ్‌జూనియర్ కళాశాల విద్యార్థిని నాగవైష్ణవి పొందారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఎస్‌టీ బాధ్యులు ఆర్.బాలరాజు, ఎండి.ఖాసిం, కె.ఆంజనేయ చారి,యాకయ్య, నీరజ,గైడ్‌టీచర్‌లు పాల్గొన్నారు.

# బాడీ బిల్డింగ్ ఫిట్నెస్‌లో నేషనల్ లెవెల్‌లో పాతకోటి నితిన్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

జూనియర్ బాడీబిల్డర్ బిల్డింగ్ ఫిట్నెస్‌లో నేషనల్ లెవెల్‌లో పాతకోటి నితిన్ ముడో ర్యాంక్ సాధించాడు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన నితిన్ ఆదివారం రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన జూనియర్ బాడీ బిల్డర్ బిల్డింగ్ ఫిట్నెస్‌లో నేషనల్ లెవెల్‌లో 3వ ర్యాంక్ సాధించారు. ఈసందర్భంగా అతడితో కోడూరు శివకుమార్‌గౌడ్ ఫోన్‌లో మాట్లాడుతూ అతిచిన్న వయసులో నేషనల్ లెవెల్‌లో మూడోర్యాంకు సాధించినందుకు గాను అతనిని అభినందించాడు. అలాగే కొన్నే గ్రామనికి పేరు తెచ్చినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. యువత నితిన్‌ను ఆదర్శంగా తీసుకుని మత్తు వ్యసనాలకు బానిసకాకుండా ఖాళీ సమయాల్లో ఇలాంటి జిమ్ము అలవర్చుకుంటే ఫిట్నెస్‌తో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. నితిన్ జనగామ పవర్ జిమ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సైకిలిస్ట్‌ను ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

*జనగామ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

సైకిలిస్ట్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. సంఘటనకు సంబంధించి జనగామ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.. సోమవారం ఉదయం దాసరి సత్యనారాయణ తన సైకిల్‌పై తన ఇంటివద్దనుంచి బచ్చన్నపేట-జనగామ హైవేలోని వెంకటేశ్వర రైస్‌మిల్ ఓబుల్‌కేశవాపూర బస్టాప్ వద్దకు రాగానే వెనుక నుంచి జనగామ నివాసి శ్రీనివాస్‌రెడ్డి అతివేగంగా, నిర్లక్ష్యంగా కారు డ్రైవ్‌చేస్తూ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈసంఘటనలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఈసంఘటనపై మృతుడు కుమారుడు సంపత్ పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదు

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రతిఘటన తప్పదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో రైతులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు మోసపోయి ఏకకాలంలో నియోజకవర్గం అంతట ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు నిరసన తెలియజేయడం ఎంతో చారిత్రికం అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం ఎదుర్కోని వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. రైతు భరోసా రుణమాఫీ, రైతుబంధు ఇవ్వకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు. సొంత పనులకు తొందరగా బిల్లులు వస్తాయి కాని రైతులకు బోనస్ ఎందుకు రాదని అన్నారు. పథకాల అమలు చేయడానికి ఎన్నికల కోడ్ వచ్చిందని కల్లబొల్లి మాటలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎలక్షన్స్ కోసం కాంగ్రెస్ నాయకులు చేసే మాయా జాలం అని త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల నుండి తిరుగుబాటు తప్పదన్నారు. ఇప్పటికైనా నాలుగు హామీలు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే గ్రామాల్లో తిరుగనివ్వమన్నారు. శాంతియుత వాతావరణంలో ఎవరికి ఇబ్బంది కలగకుండా రైతులు, వ్యవసాయ కూలీలు తమ పనులను సైతం వదులుకొని నిరసనలు చేయడం అభినందనీయమన్నారు. డివిజన్‌లో మరికొన్ని నిరసనలు నిరంతరం ఉంటాయని మహిళలతో నిరసన పెన్షనర్లతో నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. స్థానిక సంస్థల్లో లబ్ది పొందడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరాట పడుతుందని ఎన్నికల కోసమే పథకాలను ప్రారంభం చేసి విఫలం అయ్యారన్నారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి తిరుగుబాటు తప్పదని గ్రామ పొలిమేరల దగ్గరే ముళ్ల కంపలు అడ్డుపెట్టే రోజులు త్వరలో వచ్చాయన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 158 కోట్ల రైతు భరోసా బాకి ఉన్నారని 16వేల మంది కూలీలకు రూ.12వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గ రైతుల కోసం తాను తెచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం రైతులకు వర్తింప చేయాలన్నారు. ఇందుకోసం ఇప్పటి వరకు 15 కోట్లు ఖర్చు అయ్యాయని మిగతా 60 కోట్ల నిధులు ఖర్చు చేయాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు రైతుల పక్షాన ఆలోచన చేసి వారి సమస్యల సాధన కోసం కృషి చేయాలని అదేవిధంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చడం కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపిపి నల్ల మనోహర్‌గౌడ్, రూరల్ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, శ్రీధర్‌రెడ్డి, మండల శ్రీనివాస్, పెండ్యాల యాదగిరి, రావుల సతీష్, నాయిని వేణుచంద్, చుక్క అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల పరిరక్షణ కృషి చేస్తాం

### -తహసీల్దార్ రాజేష్

### -వార్త కథనానికి స్పందన

*నర్సంపేట, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

పట్టణంలోని వరంగల్ రోడ్డులో ప్రభుత్వ భూములను రక్షిస్తామని తహసీల్దార్ రాజేష్ తెలిపారు. సోమవారం వార్త దినపత్రికలో ప్రభుత్వ భూముల్లో ఆగని అక్రమ కట్టడాలు అనే వార్త కథనానికి స్పందించిన



తహసీల్దార్ సర్వేయర్‌లతో కలిసి వరంగల్ రోడ్డు ప్రధాన రహదారిలో ఉన్న భూములను పరిశీలించారు. ముఖ్యంగా సర్వే నెంబర్ 702లో గల భూములు ప్రభుత్వ భూములని, 2011లో అప్పటి కలెక్టర్ సర్వే చేసి హద్దులు పాతగా ఇప్పుడు ఆ హద్దులు మాయం కావడంతో తహసీల్దార్ ఇందుకు సంబందించిన రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు. ఓ వ్యక్తి అక్రమంగా ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఇంటిని, షాపుకు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబందించిన వర్జినల్ డాక్యుమెంట్లను తీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ భూములను గుర్తించి మ్యాపింగ్ చేయాలని సర్వేయర్‌లను ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆయనతో పాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వాగ్దానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట, మండల కేంద్రం తొగర్రాయి, దేశాయిపల్లి, వెంకటాపురం, బందంపల్లి, మహ్మదాపురం గ్రామాల్లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లేకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ఈ నిరంకుశ పాలన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. రైతుల పంటలకు బోనస్, హామి బోగస్ అని తేలిపోయిందన్నారు. రుణమాఫీకా రైతు బ్రతుకు రణంగా మారిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకయిందన్నారు. వ్యవసాయ కూలీలను బానిసలుగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, నాయకులు దొనపాటి జనార్దన్‌రెడ్డి, తోటకూరి రాజు, నరహరి భాస్కర్‌రెడ్డి, అనుమాండ్ల సమ్మిరెడ్డి, తోటకూరి రమేష్, బీరం ప్రభాకర్‌రెడ్డి, గిన్నె భాస్కర్, మోహన్‌రావు, కత్తి యాకాంబ్రం, రమణారెడ్డి, ఒడెటి తిరుపతిరెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ఊరటి మైపాల్‌రెడ్డి, తొగరు వెంకటేశ్వర్లు, కామిశెట్టి ప్రశాంత్, సుధాకర్, రవీందర్, నగబోయిన తిరుపతి, యుగేందర్, బూర్గు బిక్షపతి, సాంబరాజు రాములు, అశోక్, మధు, రమేష్, రవీందర్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట డిపో నూతన కమిటీ ఎన్నిక

*నర్సంపేట, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

ఆర్టీసి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శిగా మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రవి ఆధ్వర్యంలో ఆర్టీసి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట డిపో నూతన కమిటిని ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షులుగా కందికొండ మోహన్, కార్యదర్శిగా గొడిశాల నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం డిపో గౌరవ అధ్యక్షులుగా పెండెం రామానందన్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా డిపో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొలిశెట్టి రంగయ్య, ఆవునూరి రమ, బత్తిని రవి, గ్యారేజ్ సెక్రటరి సబ్బాని రమేష్, ఉపాధ్యక్షులు బొడిగె రాజు, కోశాధికారిగా నామాల అశోక్‌కుమార్, ముఖ్య సలహాదారులుగా బత్తిని సాంబయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగెశెట్టి ప్రవీణ్, సోమయ మాదవ్, కావటి లింగయ్య, గుండెబోయిన హరిప్రసాద్, వాకిటి నర్సయ్య, మంచిగ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.





## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన జల్లి కాంగ్రెస్ నాయకులు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు బాదావత్ బాలునాయక్, మండల పార్టీ



అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి పలు అంశాలపైన చర్చించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అంతర్గత పనులు వంటి అనేక అంశాలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే అభివృద్ధికి తప్పకుండా తనవంతు సహకారం ఉంటుందని కార్యకర్తలు, గ్రామస్తులు ఐక్యతను చాటుకోవాలని సూచించారని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల రవి, ఐరుకుల శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, జరుపుల ప్రవీణ్, ఎండి.యాకుబ్‌పాషా, జక్కు రవి, జరుపుల బిక్షం, కొర్ర మోహన్, కొర్ర భద్రు, శివ, శ్రీను, సుమన్ తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయిపోటీలకు ఉప్పరపల్లి విద్యార్థి


*చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి బండారి రిషి జిల్లా, రాష్ట్ర స్థాయి అండర్ 19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు ఎస్‌జిఎఫ్‌ఐ జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్రలో ఈ నెల 12 నుండి 16 వరకు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో విద్యార్థి పాల్గొని మరింత ప్రతిభ చాటాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ మేరకు విద్యార్థితో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలను హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మొగిళి, సుందర్; రామకృష్ణ, తదితరులు ఉన్నారు.



## తాడిచెర్లలో క్షుద్రపూజల కలకలం..

మల్హర్ రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఆదివారం రాత్రి క్షుద్ర పూజలు జరిపిన ఆనవాళ్లు సోమవారం ఉదయం బయటపడడంతో ఒక్కసారిగా స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్రామంలోని పెద్దమ్మతల్లిగుడి నుండి తోళ్లపాయకు పోయే రహదారిలోని మూడు దారుల కలిసే (సుంకరి లస్మయ్య మామిడి తోట)దగ్గర క్షుద్రపూజలు నిర్వహించారు. అక్కడ పసుపు కుంకుమలతో కూడిన గొర్రె పిల్లను బలి ఇచ్చినారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 10.



బయ్యారం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని సోమవారం జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరు, వాహనానికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణులు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 108 అంబులెన్సును మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పైలట్ రాంబాబు, ఈఎంటీ నరేష్ పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 10.



మండలం పరిధిలోని కాచనపల్లి గ్రామంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కాచనపల్లి ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఆంజనేయస్వామి ఆలయం ఉండడం వల్ల దుష్టశక్తులు ఇతర దుష్ప్రభావాలు తగలకుండా నిరంతరం ఆ గ్రామాన్ని ఆంజనేయస్వామి కాపాడతారని అలాంటి మహిమ గలిగిన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషమన్నా రు.



ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్ లు సమ్మయ్య, పాండు, కాంగ్రెస్ నాయకులు, కాచనపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగులతో చర్చించిన కలెక్టర్**

ఖమ్మం, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :



దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు తమ సమస్యలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి పత్రాన్ని అందించి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఆటో స్టాండ్ ఒకే సంఘానికి కాకుండా వివిధ సంఘాలకు లేదా టెండర్ రూపంలో ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బిజీ సెంటర్ లలో ట్రీ టీ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని, పేద, దివ్యాంగ మహిళలకు కూడా టీ స్టాల్స్ కేటాయిస్తామని, వివరాలు అందించాలని సూచించారు. దివ్యాంగుల కుటుంబ పరిస్థితులను, స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే ఇందిరమ్మ ఇండ్లలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా విడతల వారీగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. స్వయం ఉపాధి క్రింద యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి గల దివ్యాంగుల పేర్లు, దరఖాస్తులు అందించాలని, మహిళలు ఎవరైనా ఉంటే మహిళా శక్తి క్రింద అందిస్తామని, పురుషులకు ఇతర పథకాల క్రింద, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్ కంటే ముందే దివ్యాంగులు ఏర్పాటు చేసే వ్యాపారం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్రింద మహిళలకు వ్యాపారాలు చేయడం పట్ల శిక్షణ అందిస్తున్నామని, ఆసక్తి గల దివ్యాంగులు ఉంటే వారికి కూడా లాభసాటిగా వ్యాపారాలు చేయటం, అవసరమైన అనుమతులు, పెట్టుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేశామని, దివ్యాంగుల సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించడం జరిగిందని అన్నారు. నగరంలో వచ్చే మాల్స్, ఇతర నిర్మాణాలకు కూడా ర్యాంపులు ఉంటేనే అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, ఉపాధి కల్పనకు గల అవకాశాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా పర్ణశాల రామయ్య మాస కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయం అయిన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవస్థానం నందు సోమవారం పునర్వసు నక్షత్రంను పురస్కరించుకుని అర్చకస్వాములు స్వామివారికి మాస కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి విశేష తిరుమంజనం నిర్వహించి, సాంప్రదాయానుసారంగా అన్ని వైదిక కార్యక్రమాలను అర్చక సిబ్బంది ఆచరించి స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. ఇట్టి కళ్యాణ మహోత్సవమును భక్తులు అధిక సంఖ్యలో తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు చక్కెరపొంగలి ప్రసాదాన్ని అందజేశారు. కళ్యాణ ఉభయదాతలుగా శ్రీరంగం నరసింహాచార్యులు దంపతులు పాల్గొన్నారు. రూ. 2260 లు భక్తులు కళ్యాణ కట్నములగా స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, శేషం కిరణ్ కుమారాచార్యులు, ముఖ్య అర్చక, ప్రతాపురం భార్గవాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నలదీగల నరసింహాచార్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటపాటలతో కూడిన విద్యావిధానం అవసరం

**ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ**

**విద్యార్థులు సన్మార్గంలో నడచుకునే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్**

**అట్టహాసంగా హార్వెస్ట్ టెండర్ రూట్స్ వార్షికోత్సవ వేడుకలు**

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 10, ప్రభాత వార్త:






హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలు పాకబండ బజార్లోని హార్వెస్ట్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, ఎ.ఐ.ఎల్.యు. స్టేట్ ప్రెసిడెంట్ , తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ , హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ , హార్వెస్ట్ ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి , టెండర్రూట్స్ హెచ్. ఎం. ఆసీమా, ఎకడమిక్ ఇన్ చార్జ్ ఉష్యశ్రీ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. విద్యార్థులకు బోధించే విధానం అతి ముఖ్యమైనదని, చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థలు ఇటువంటి కృషి జరపడం అభినందనీయమన్నారు. "హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ చదువు అంటే పుస్తకాలు, అక్షరాలు మాత్రమే కాదని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవంటి ఇతర విజ్ఞానదాయక కార్యక్రమాలలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పిస్తే మరింత ఉన్నతంగా రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు మార్కులుచూసి ఇతర విద్యార్థులతో పోల్చకుండా ఉండటం, పిల్లలపై భారం పెంచడం వంటివి చేయరాదని అన్నారు. మార్కులనేవి ప్రతిభ కొలమానం కావన్నారు. చిన్నతనంనుండే పిల్లలు వేటిపట్ల ఆసక్తి చూపుతారో వాటిని ప్రోత్సహిస్తూనే సన్మార్గంలో నడచుకునే విధంగా తల్లిదండ్రులు తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థలలో అన్ని కార్యక్రమాలను ప్రోత్సహిస్తుం డటం సంతోషదాయకమన్నారు. అనంతరం హార్వెస్ట్ ప్రిన్సిపాల్ పార్వతీ రెడ్డి తమ విద్యాసంస్థల్లో చదువుతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించి విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించడంలో ఎప్పుడూ ముందుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెడ్ మిస్ట్రెస్ ఆసీమా పలువురు నగర ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో మహారుద్రాభిషేకం

*గార్ల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:*

మండల పరిధి రాజ్యతండా(చాంప్లతండా) గ్రామంలో గంగమ్మ వరంతో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశర స్వామి ఆలయంలో సోమవారం అన్నపూర్ణ కాశీవిశ్వేర స్వామికి మహారుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణం ప్రాణప్రతిష్ట జరిగి 4వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆలయాన్ని, స్వామివారిని తీరోక్క పూలతో ఘనంగా అలంకరించి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జాము గం.5.09లకు రామయణం రామాచార్యుల అర్చక బృందంచే స్వామివారికి వివిధ రకాలచే అభిషేకాలు జరిపించారు. సన్నాయి మేళతాళాలు మారుమ్రోగించగా అర్చక బృందం



వేదమంత్రోత్సరణాలతో ఆలయ అర్చకులు డి. శ్రీనివాస్, భక్తులతో శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామికి మహా రుద్రాభిషేకం వైభవంగా జరిపించారు. హరహర మహదేవ శంభోశంకర భక్తుల నామాస్మరణాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. భక్తులు గంధం, పసుపు రంగు ప్రత్యేక దుస్తులు ధరించి పూజలో పాల్గొని భక్తిపరవశమైనారు. ఈసందర్భంగా ఆలయఅర్చకులు శ్రీనివాస్ మాట్లాడుతు ప్రతియేటా వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని రుద్రాభిషేకం నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈసంవత్సరం పునర్వసు నక్షత్రంలో స్వామివారికి రుద్రాభిషేకం, వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం గ్రామంలోని ప్రజలు, పాల్గొన్న భక్తులు అభిషేకంలో పాల్గొనడం అదృష్టంగా, వరంగా భావించారన్నారు. అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు ప్రాప్తులైనారు. ఈకార్యక్రమంలో భక్తులు అమర్‌సింగ్, మదన్, శంకర్, అజ్మీర శ్రీను, డి. రమేష్, అత్యధికంగా మహిళా భక్తులు పాల్గొన్నారు.



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*గార్ల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్‌చార్జి తుంబురు దయాకరెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దయాకరెడ్డి పుట్టిరోజు సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని మండల పార్టి కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టి కార్యనిర్వహక కమిటి అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మి,మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్‌లాల్,లు పాల్గొని నాయకులతో కలిసి జన్మదిన కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో నిత్యంప్రజల మద్యనే ఉంటు సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. భవిష్యత్‌లో ఉన్నతపదవులు అలంకరించి ప్రజాసేవకు అంకితం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీశక్తి జాతీయఅవార్డు గ్రహిత శంషాద్‌బేగం, నాయకులు కొనకంచి రామకృష్ణ, జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, బాణోత్ హథిరాంనాయక్, మాజీ సర్పంచ్ బాదావత్ రవి, యూత్‌కాంగ్రెస్ నాయకులు మూడ్ బాబులాల్, భూక్య రాంకుమార్, పిల్లలమర్రి వీరస్వామి, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*మహబూబాబాద్,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



:తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్, వారు రూపొందించిన దైనందిని మరియు టేబుల్ క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ వారి రూపొందించిన డైరీ లో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉపయోగపడే రీతిలో ఉందని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి ఆక్ట్ కు సంబంధించిన వివరాలను పొందుపరచడం అభిలాషనీయమని ఆయన తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్లు గ్రామాలలో మరియు మండలాలలో విరివిగా జాతీ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్లు కేవీ రాజు, పురుషోత్తం, గీత శారద పాల్గొన్నారు.

# హెల్త్ బాడీ తోనే హెల్దీ మైండ్ సాధ్యం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

హెల్త్ బాడీ తోనే హెల్దీ మైండ్ సాధ్యం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ అర్యోగ కేంద్ర ఇంచార్జ్ ఆచార్య ఎన్.ప్రసాద్ అద్యక్షతన, విశ్వవిద్యాలయ మహిళా అధ్యాపకుల సంఘం, హనంకొండ వాసవి హాస్పిటల్స్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన "విమెన్ వేల్నేస్స్ అవేర్నెస్ ప్రోగ్రాం-హెల్త్ క్యాంపు" ను ప్రారంభిస్తూ విద్యార్థులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, విమెన్ ఒక ఐడెంటిటీ అన్నారు, ఆరోగ్యకరమైన దేహం తోనే మంచి మైండ్ అన్నారు, మహిళలు తమ ఆరోగ్యానికి మొదటి స్థానం ఇవ్వాలన్నారు, విద్యార్థులు మంచి ఆరోగ్యకరమైన జీవనం, పౌష్టిక ఆహారం, సానుకూల దృక్పదం పై దృష్టి సారించాలి అన్నారు. డాక్టర్ వాసవి, డాక్టర్ పద్మజను అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ ఒత్తిడి తో మహిళా సతమతం అవుతుంది అన్నారు, కుటుంబం, వృత్తి ల మధ్య అసమతుల్యతతో ఆరోగ్యం పై శ్రద్ధ వహించట్లేదు అన్నారు. డాక్టర్ వాసవి మాట్లాడుతూ చిన్న చిన్న లైఫ్ స్టైల్ మార్పుల తో పెద్ద పెద్ద వాటిని నుంచి బయట పడవచ్చు అన్నారు. డైట్, యోగ, మెడిటేషన్, వ్యాయమ పై శ్రద్ధ పెట్టాలి అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజ, డాక్టర్ సి.జే. శ్రీలత, డాక్టర్ బి.దీపా జ్యోతి, మహిళా అధ్యాపకులు, మహిళా బోధనేతర ఉద్యోగులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# క్రీడల పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటాలా?

## జరగా రానిది ఏమైనా జరిగి ఉంటే బాధ్యులు ఎవరు

*చిన్నగూడూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి10:*

క్రీడల పేరుతో వచ్చిన క్రీడాకారులను ముఖ్యంగా మహిళలకు రాత్రివేళ రక్షణ లేకుండా నిర్వహించడం పలు వివాదాలకు అనుమానాలకు దారి తీస్తున్న ఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే మండలంలోని ఉగ్గంపల్లి పరిధి మంచ్యా తండా లో ఆత్మీయ ఉద్యోగుల సమ్మేళనంలో భాగంగా కబడ్డీ క్రీడా పోటీలు గత శుక్రవారం ఆ ప్రాంత ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని క్రీడా పోటీలను హట్టహసంగా ప్రారంభించడం జరిగింది. ఇంతవరకు బాగే ఉన్నా పోటీలకు వచ్చిన క్రీడాకారులకు తండాలో పురుషులకు మహిళలకు వేర్వేరు గా విశ్రాంతి తీసుకోవడానికి సదుపాయాలు కల్పించారు. కానీ రాత్రి సమయంలో మహిళా క్రీడాకారులు నిదురించే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు కిటికీల శబ్దాలు చేయడంతో క్రీడాకారులు భయాందోళనకు గురై తమ సమీప బంధువు ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. విద్యార్థులనే అంటిపెట్టుకొని ఉండే పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఏమైనట్టు క్రీడలకు వచ్చిన విద్యార్థులకు రాత్రి సమయంలో సదుపాయాలు కల్పించక పోవడంతో క్రీడాకారుల వెంట ఉండవలసిన రక్షకులు లేకపోవడంతో వారిపై దాడి చేయడానికి ప్రయత్నించారని మండల వ్యాప్తంగా సోషల్ మీడియాలో క్రీడాకారులు బస చేసిన ఇంట్లోకి రాత్రి నలుగురు ప్రవేశించారని ఆ నలుగురు ఎవరని పుకార్లు చెలరేగాయి. ఇటు నిర్వాహకులపై అటు అధికారులపై మండల వ్యాప్తంగా బహిరంగంగా చర్చ జరుగుతుంది చిన్న గూడూరు ఎస్సై ఝాన్సీ వివరణ: ఉగ్గంపల్లి పరిధిలోని మంచ్యా తండా లో ఆ ప్రాంత ఉద్యోగస్తులు ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మొదటి రోజు క్రీడలు ముగిసిన అనంతరం రాత్రి సమయంలో క్రీడాకారులు విశ్రాంతి తీసుకునే సమయంలో ఎవరో తెలియని అగాంతకులు వారు ఉండే నివాస భవనంలో భయభ్రాంతులకు గురి చేయడంతో వాళ్ల సమీప బంధువు కు క్రీడాకారులు మమ్ములను ఎవరో ఇబ్బంది పెడుతున్నారు అని చెప్పగా తమ బంధువు 100కు డయల్ చేయడం జరిగిందని వెంటనే పోలీసులను పంపించామని ఆమె తెలియజేశారు. ఆ తర్వాత తానే స్వయంగా వెళ్లి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నానని వాళ్లకు రక్షణ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకోగా మేము వాళ్లకు రక్షణ ఇచామని, సదుపాయం కల్పిచామని అనగా విద్యార్థులను వారికి అప్పజెప్పి మళ్లీ వచ్చామని ఎస్సై వివరణ ఇచ్చారు.

# విద్యార్థులు వ్యవసాయరంగ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

నేటి ఆధునిక కాలంలో వ్యవసాయరంగం రోజురోజుకు నిర్లక్ష్యానికి గురవుతుందని వ్యవసాయరంగం పట్ల యువత అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ అన్నారు. కళాశాలలోని ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో వ్యవసాయరంగా విభాగం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ అవగాహన కల్పించుటకు శిక్షణ కార్యక్రమాన్ని ఇప్పించడానికి విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రమేష్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగంలో శిక్షణ పొందు విద్యార్థిని విద్యార్థులకు వ్యవసాయశాఖ తరపున శిక్షణ ఇవ్వడంతో పాటు స్టైపెండ్ కూడా ఇస్తామని తెలిపినట్లు రమేష్ తెలిపారు. ప్లస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ రహమాన్, డా.శ్రీధర్ కుమార్‌లోద్ డాక్టర్ వీరస్వామి, వ్యవసాయ శాఖ అధికారిని భవ్య తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆమోదిత ఎరువులనే విక్రయించాలి

*మహబూబాబాద్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:*



ప్రభుత్వం ఆమోదించిన ఎరువులను మాత్రమే రైతులకు విక్రయించాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) శ్రీనివాస్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని అమనగల్ గ్రామంలోని ఎరువుల, ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా దుకుణాలలో స్టాక్‌రిజిష్టర్లను, ఎరువుల స్టాక్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా అధికారి మాట్లాడుతు యూరియా నిల్వలను ఈపాస్ మిషన్‌తో సరిపోల్చుకోవాలని, ఆధార్‌కార్డులతో ఈపాస్‌మిషన్‌ద్వారా మాత్రమే రైతులకు ఎరువులు అమ్మాలన్నారు. కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని, ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని, నిబంధనలు ఉల్లఘించితే ఎరువుల లైసెన్స్‌లను రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. అధికృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతిరెడ్డి, టెక్నికల్ కె.రాజు, తదితరులున్నారు.

# కేయూ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రెడ్‌రిబ్బన్ క్లబ్బులు ఏర్పాటు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం అధ్వర్యంలో రెడ్‌రిబ్బన్ క్లబ్"లు ప్రారంభిస్తునట్టు జాతీయ సేవాపథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, ఇందులో భాగంగా విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ఈనెల11వ తేది ఉదయం 10.00గంటలకు ఎచ్.ఐ.వి అండ్ ఎస్.టి.ఐపై జిల్లాస్థాయి అవగాహనా ప్రోగ్రాం నిర్వహిస్తునట్టు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఈ కార్యక్రమానికి స్పీకర్‌లు గా హైదరాబాద్ నుంచి జి.రమేష్, వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మానేజర్ స్వప్న మధురి, హైదరాబాద్ నుంచి పి. భవాని పాల్గొంటారని ఆచార్య ఈసం నారాయణ తెలిపారు.

## తాత్కాలిక మరమ్మత్తులేనా..?

**ప్రమాదకరంగా తాత్కాలిక మట్టి రోడ్లు ..**

**భారీ వాహనాలు వెళ్లేది ఎలా..**

ప్రభాతవార్త,నర్సింహులపేట,..



గత జులై,ఆగష్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చెరువులు,కుంటలతో పాటు ప్రధాన రోడ్లు,తండాలకు వెళ్లే మార్గాలు కూడా పూర్తిగా తెగి వాహనాల రవాణా స్తంభించింది.దీంతో ప్రభుత్వం తాత్కాలికంగా మరమ్మత్తుల కోసం టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టారు.కానీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టక పోవడంతో రోడ్లన్ని ప్రమాద కరంగా ఉన్నాయి.నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం నుండి జగ్గుతండా మీదుగా అజ్మీరతండాకు వెళ్లే మార్గంలో రోడ్డు పూర్తిగా తెగిపోయింది.పక్కన తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు.కానీ ఈ రోడ్డు ప్రమాద కరంగా ఉంది.వాహన దారుల భయంగా ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది.రైతులు పండించిన పంటలు మార్కెట్ కు తీసుకువెళ్లాలన్నా లారీ,డిసిఎం లు వెళ్ళడానికి వీలుకాకుండా ఉంది.ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు,నియోజకవర్గ ప్రజాప్రతినిధి స్పందించి పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు అర్హత సాధించిన కోమటిపల్లి విద్యార్థి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 10



మండలంలోని కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గుర్రం ప్రవీణ్ కుమార్ ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరుగా ఉత్తమ ప్రతిభ చూపి జనరల్ విభాగంలో 12000 స్కాలర్షిప్ కు అర్హత సాధించినట్లు ఏ ఏ పీ సీ చైర్మన్ కొట్టం చామంతి యాక మూర్తి తెలిపారు కాగా గుర్రం ప్రవీణ్ నిరుపేద కుటుంబంలో జన్మించినా ఉపాధ్యాయ బృందం అందించిన ప్రోత్సహం సహాయ సహకారాలతో ఉత్తమ ప్రతిభ చూపడం ద్వారా స్కాలర్షిప్ కు ఎంపికయ్యాడని తద్వారా ప్రవీణ్ కు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు స్కాలర్షిప్ కేంద్రప్రభుత్వం నుండి అందనుంది విద్యార్థిని పలువురు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందించారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 10

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపాల్ నవీన్ ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా హెచ్ ఈవో బిక్షపతి,డాక్టర్ సురేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇంజక్షన్ల గది,ప్రసవాలు,ఆపరేషన్ల గది వాటి యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేస్తూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వివరించి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ ప్రవళిక, స్టాఫ్ నర్స్ హరిత, సంధ్య, ఏఎన్ఎం కవిత ఉపాధ్యాయులు ప్రవళిక సురేందర్ తదితరులు పాల్గొన్నారు



## మాజీ మున్సిఫల్ చైర్మెన్‌కు పుష్పగుచ్ఛం అందచేత

నెల్లికుదురు,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మహబూబాద్ మాజీ మున్సిపాలిటీ చైర్మెన్,స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ సతీమణి భూక్య ఉమా నాయక్ జన్మధినంను పురస్కరించుకుని పద్మశాల సొసైటీ జిల్లా నాయకులు మండలంలోని మదనతూర్తి గ్రామానికి చెందిన కొప్పు శ్రీనివాస్ మర్యాధపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందచేసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాస్థాయి ఫిజికల్ టాలెంట్ దృష్టిలో ఈవెన్ విద్యార్థుల ప్రతిభ

మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఖమ్మంలోని జిల్లా సైన్స్ మ్యూజియం నందు సోమవారం నిర్వహించిన 10వ తరగతి ఫిజికల్ సైన్స్ జిల్లా టాలెంట్స్ లో మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండు విభాగాల నందు చింతోజు సాయి గౌతమ్, షేక్ సిరాజ్ జిల్లా మొదటి స్థానం సాధించారు. మండల స్థాయిలో రాణించి, జిల్లా స్థాయికి ఎంపిక కావడమే కాక జిల్లా స్థాయిలో మధిర పేరు ప్రఖ్యాతులు ఇనుమడింప చేసే విధంగా చక్కగా రాణించిన విద్యార్థులను లను మండల విద్యాశాఖాధికారి వై. ప్రభాకర్ అభినందించారు. విద్యార్థులకు శిక్షణ అందించి జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించేలా కృషి చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు వై. శ్రీనివాసరావును, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అహ్మద్ ఖాన్ కు అభినందనలు తెలిపారు.

## 26 నుండి మహాశివరాత్రి తిరణాలు పూర్తయిన వేలం పాటలు

మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 26 నుండి మధిరలోని మహిమాన్వి తశ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుణాల నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో జగన్మోహన్రావు తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తో కలిసి తిరుణాలలో నిర్వహించే జాయింట్ వీల్ వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈనెల 26 నుండి మార్చి 2 వరకు మహాశివరాత్రి ఉత్సవములను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తిరుణాలలో ఏర్పాటుచేసే జెయింట్ వీల్ నిర్వహించుకొను హక్కు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకుకొను హక్కు, లడ్డు ప్రసాదం, పులిహోర ప్రసాదం విక్రయించుకొనుటకు గాను బహిరంగ వేలం నిర్వహించడం జరిగిం దని తెలిపారు. మొగిలి నరసింహారావు రూ 23,70,000లకు దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా ఈ ఏడాది నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలలో తాసిల్దార్ నేతృత్వంలో పోలీస్, విద్యుత్, అగ్నిమాపక శాఖ, మున్సిపాలిటీ, వైద్యశాఖ అధికారుల తో కలిసి సమన్వయ కమిటీతో పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ నియమాలకు అనుగుణంగా, అధికారుల పర్యవేక్షణలో ఉత్సవాల నిర్వహణ కు అవసరమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు. ఎప్పటిలాగే ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు వర్గాల ప్రజలు తమ తమ తోడ్పాటున అందించాలని, ఆయన కోరారు.ఇట్టి బహిరంగ వేళము పాట నందు మధిర తహసిల్దార్ ఆర్. రాంబాబు గారు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు గారు, పత్రికా ప్రతినిధులు, భక్తులు, టెండర్ దారులు మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# తొర్రూరు వార్త

## కేయూలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎన్నికలప్రచారం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూనివర్సిటీ మైదానంలోవాకర్స్‌ను కలిసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు. మైదానంలోని ఉపాధ్యాయులను అధ్యాపకులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉన్నత విద్యారంగంలోని సమస్యలు పరిష్కారం కోసం తాను ఎంతో కృషి చేశానని, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు తన సిడిపి నిధులనుంచి 20లక్షల రూపాయలు ఇప్పిచ్చానని గుర్తు చేశారు. మళ్లీ అవకాశం ఇస్తే మిగతా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నర్సిరెడ్డి హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆసనాల శ్రీనివాస్, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ సదాశివ, డాక్టర్ వి.నవీన్ ,టీఎస్ యుటిఎఫ్ హనుమ కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్ , జిల్లా కార్యదర్శి చంద్రయ్య ,టిపిటిఎఫ్ బాధ్యులు రఘుపతి,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవోగా పదోన్నతి పొందిన కిన్నెర యాకయ్య

ప్రభాతవార్త, నర్సింహులపేట,...:



నర్సింహులపేట మండల పరిషత్ తాత్కాలిక ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న కిన్నెర యాకయ్య ఎంపీడీవోగా పదోన్నతి పొందినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.పదోన్నతి పొందడంపై పలు రాజకీయ పార్టీల నాయకులు,పలు ప్రజా సంఘాల నాయకులు,తోటి ఉద్యోగ బృందం,మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దాడి ఘటన అమానుషం

**భాద్యులను కఠినంగా శిక్షించాలి..**

**బ్రాహ్మణ ఎంప్లాస్,ప్రొఫెషనల్ వెల్ ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నావజ్జు**

నప్రభాతవార్త, నర్సింహులపేట,



చిలుకూరి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రంగ రాజన్ పై జరిగిన భౌతిక దాడిని బ్రాహ్మణ ఎంప్లాస్,ప్రొఫెషనల్ వెల్ ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నావజ్జుల సూర్యప్రకాష్ సోమవారం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ సమాజ హైందవ ధర్మం కోసం పోరాడుతున్న రంగ రాజన్ మీద దాడి చాలా అమానుషమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.దాడికి పాల్పడ్డ వారందరిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక పై అర్చకులపై ఎలాంటి దాడులు జరగాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆయనకు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన డిఇఓ

*గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను జిల్లా విద్యాధికారి ఎ రవీందర్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అపార్ నమోదు గురించి అవగాహన కలిగించారు. ఈ పనులు వేగవంతంగా



చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరు 10 జిపిఎతో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులు కూడా ఆ దిశగా కష్టపడి చదివి సన్నద్ధం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థుల సామర్థ్యాలను డిఇఓ పరిశీలించారు. మండలంలోని మర్రిమిట్ట జ్యోతిబాపూలే గురుకులం, చంద్రుగూడెంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, గూడూరులోని అరవింద విద్యాలయం, పొనుగోడు ఉన్నత పాఠశాలలను డిఇఓ సందర్శించారు. ఆయన వెంట డిఎంఓ చంద్రశేఖర్‌ఆజాద్, ఎమ్మీఓ రవికుమార్, డిఎస్ఓ పూర్ణచందర్ పాల్గొన్నారు.

## బొల్లెపెల్లిలో ఇల్లు దగ్ధం

*గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి శివారు ధర్మాతండాలో బానోతు భధ్రుకు చెందిన పెంకుటిల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన



సోమవారం జరిగింది. భధ్రు నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్న క్రమంలో ఆ స్థలం పక్కనే పెంకుటిల్లు నిర్మించుకొని కుటుంబంతో నివసిస్తున్నాడు. కాగా సోమవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైనట్లు తండావాసులు తెలిపారు. నూతన గృహం కొరకు తయారు చేసి పెట్టుకున్న కలప సామాగ్రి, విద్యుత్ సామాగ్రి, రూ.లక్ష నగదు ఈ అగ్నిప్రమాదంలో దగ్ధమైనట్లు తెలిపారు. ఇల్లు దగ్ధమవుతున్న సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకునే సరికే ఇల్లు పూర్తిగా దగ్ధమైందని మంటలను ఆర్పే ప్రయత్నం చేసారని తండావాసులు తెలిపారు. ఇంటి దగ్గర ఎవరు లేని సమయంలో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిసింది. ఈ ప్రమాదం వల్ల సుమారు రూ.4 లక్షల నష్టం సంభవించినట్లు తండావాసులు తెలిపారు.

## స్కాలరిషిప్‌కు ఎంపికైన విద్యార్థులు

*కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి స్కాలర్‌షిప్ (ఎఎంఎంఎస్) కు ఎంపికైనట్లు హెచ్‌ఎం బండారు నరేందర్ తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బోగోజు శ్రీనిధి, కూన శివగణేష్‌లు ఎంపికైనట్లు తెలిపారు. మండలం నుండి తమ పాఠశాలకు చెందిన విద్యార్థులే జాతీయ ఉపకారవేతనాలకు ఎంపిక



కావడం తమకు గర్వకారణంగా ఉందని తెలిపారు. స్కాలర్‌షిప్ ఎంపిక పరీక్షల్లో ప్రతిభను ప్రదర్శించే విధంగా వీరిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, భిక్షపతి, యాకాంబ్రం, రాజేంద్రచారి, బాలశౌరిరెడ్డి, రాములు, శ్రీనివాస్, జుబేర్‌అలీ, రాము, పిడి శంకర్, నాగరాజు, లింగయ్య సిఆర్పీ ఉదయ్ పాల్గొన్నారు.

## సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

*గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



టిపిసిసి సాంస్కృతిక సేన మహబూబాబాద్ జిల్లాశాఖ అధ్యక్షురాలిగా మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన కోరం భాగ్యలక్ష్మి నియామకమయ్యారు. జిల్లా కమిటీ ఏర్పాటులో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు భాగ్యలక్ష్మిని అధ్యక్షురాలిగా నియమిస్తూ సోమవారం నియామకపత్రం అందజేసారు. కాగా తనను గుర్తించి తనకు ఈ అవకాశం కల్పించేందుకు సహకరించిన పార్టీ పెద్దలందరికీ భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు బోనస్ ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి**

**న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చలపతిరావు**

*కొత్తగూడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20వ తేదీన జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం పార్టీ కార్యాలయం వద్ద యాదగిరి యుగంధర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జేవి చలపతిరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లకు బోనసులు ఇస్తామని ప్రకటించి వడ్ల కల్లాలు అయిపోయి రెండు నెలలు కావస్తున్న ఇప్పటివరకు రైతుల ఖాతాలలోకి బోనస్ డబ్బులు పడలేదని, రైతులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. అంతేకాకుండా ఆరు గ్యారెంటీ ల పేరుతో నిరుద్యోగ భృతి,ఉద్యోగ భద్రత, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలను ప్రకటించి వాటి అమలుకు ఏమాత్రం ముందడుగు వేయడం లేదన్నారు. ప్రచారంలోనే ఉన్నాయి తప్ప ఏ ఒక్క పథకం కూడా అమలులో లేనటువంటిది వాస్తవం అని అన్నారు.రైతు భరోసా వచ్చిందంటూ ప్రచారం చేసే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సీజన్లో ఒక ఎకరం ఉన్న రైతులకు తప్ప మిగిలిన రైతులకు రైతు భరోసా పడ లేదు మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవాలని, కొరివి పెట్టి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు.గ్రామ సభల పేరుతో ప్రచారం చేసి చాటలో తవుడు పోసి కుక్కలు నెగపెట్టినట్టుగా ఈ రోజు గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొల్పి తద్వారా ఎన్నికల లబ్ధి పొందటానికి కూడా పూనుకున్నది. ఈ తరుణంలోనే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు.కార్యక్రమానికి ప్రజానీకం అంతా హైదరాబాద్ వచ్చి ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య రాష్ట్ర నాయకులు, బండారి ఐలయ్య, మోకాల మురళీకృష్ణ, జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్, ఉకే పద్మక్క,నరసక్క, పుల్లన్న, గజ్జి లింగన్న, తిరుపతమ్మ, సమ్మక్క, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, పి వై ఎల్ నాయకులు భరత్, రాకేష్, రాజమల్లు, ఈసం రామస్వామి, రాయుడు, పిట్టల దేవేందర్, కల్తీ వెంకన్న, నాగేష్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.







## షెడ్యూల్ తెగలల్లో వర్గీకరణ చేయాల్సిందే : తుడుం దెబ్బ డిమాండ్

*కొత్తగూడ ఫిబ్రవరి 10 ప్రభాత వార్త*

షెడ్యూల్ తెగలల్లో వర్గీకరణ చేయాల్సిందేనని తుడుం దెబ్బరాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తుడుందెబ్బ హక్కుల పోరాట సమితి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు , చట్టాల అమలు,ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కొరకు తుడుం దెబ్బ గత (30) ముప్పై సంవత్సరాలుగ నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు.ఇప్పటి వరకు ఆదివాసీల అనేక సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందన్నారు.ఇంకా నిరంతర పోరాటం కొనసాగిస్తూనే ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.1976 సం..నికి పూర్వం ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కొరకు అప్పుడున్న జనాభా ప్రకారం భారత రాజ్యాంగం ప్రకారం 4 శాతం రిజర్వేషన్లు ఉండగా కేవలం జీవన భృతి కోసం ఈ రాష్ట్రానికి వలస వచ్చిన బంజారా ( లంబాడ ) ,ఎరుకల, యనాధులను,కేవలం విద్యావకాశల కోసం అప్పుడున్న వారి జనాభా దామాషా తో 2 శాతం రిజర్వేషన్లను పెంచుతూ 1976 లో రాష్ట్రంలో 6 శాతం రిజర్వేషన్లు పెంచడం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.ఇతర రాష్ట్రాల్లో ఓసీ,బీసీ, ఎస్సి లుగ ఉన్న లంబాడాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్ టీ ( షెడ్యూల్ ట్రైబ్) రిజర్వేషన్లను వాడుకోవడం వలసలు విపరీతంగా పెరిగి పోయాయి. దీని కారణంగా 1971 జనాభా లెక్కల ప్రకారం 86 వేల మంది ఉన్న లంబాడీలు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల జనాభా గణన ప్రకారం లంబాడీలు 27 లక్షలకు పెరిగి పోయారన్నారు.ఈ వలసల వల్ల జన్యునుగా ఎస్ టీ ల్లో ఉన్న ఆదివాసీలకు రాజకీయంగా,ఉద్యోగ,ఉపాధి పరంగా అన్యాయం జరుగుతుందన్నారు.1996 సం...లో ఏర్పాటైన తుడుం దెబ్బ ఎస్ టీ తెగ లల్లో వర్గీకరణ అవసరమని ఎజెండాగా ఎంచుకొని ఉద్యమాలు చేయడం జరుగుతోందన్నారు .ఇటీవల మాతో పాటు సామాజిక సృహ కల్గిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ కూడ ఎస్సి లల్లో వర్గీకరణ అవసరమని చేస్తున్న పోరాటం ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సి, ఎస్ టీ ల్లో వర్గీకరణ చేసుకోవాలంటే ఆయా రాష్ట్రాలకు హక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సి ల వర్గీకరణ కోసం జరుగుతున్న వారి పోరాటానికి ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరుగుతోందన్నారు.వారికి మద్దతు తెల్పుతూనే ఎస్ టీ ల్లో కూడా జనాభా దామాషా ప్రకారం కాకుండా గత 1976 లో జరిగిన దామాషా ప్రకారం,సామాజిక,ఆర్థిక కోణంలో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేయడం జరుగుతోందని అన్నారు. అనంతరం క్రింది తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్ తెగలల్లో రిజర్వేషన్ వర్గీకరణ చేయాలి (కమిషన్ ఏర్పాటు చేయాలి) ఎస్టీ వర్గీకరణకై వరంగల్ కేంద్రంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలి. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి (కేంద్ర ప్రభుత్వం చేస్తున్న)ఆదివాసి పరివర్తన యాత్ర,ఇంద్రవెల్లి నుండి భద్రాచలం వరకు ఫిబ్రవరి 24 న గూడూరులో ఆదివాసి మహిళా సంఘం సభను జరపాలి.మార్చి 8 న ఏటూరు నగరం లో జరపాలి. ఏపీ(ఆంధ్రప్రదేశ్ )మన్యంలో ఆదివాసి ఐక్య వేదిక బందుకు సంపూర్ణ మద్దతు. తెలంగాణలో గుత్తి కోయ/ గుట్టకోయలను ఎస్టీలుగా గుర్తించాలి. ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి విద్యార్థి సంఘం నిర్మాణ సదస్సులు నిర్వహించాలి. భద్రాచలం కేంద్రంగా "తుడుం దెబ్బ"శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కాబ్బకుల శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి , వట్టం కన్నయ్య , భుర్కా యాదగిరి, మల్లెల రాము , పూనేం శ్రీను వట్టం జనార్ధన్, సువర్ణపాక వెంకటరత్నం, మాల్సూర్,అలెం కృష్ణ , పూనేం సందీప్ ,మల్లెల సారయ్య, కోటెం నాగేశ్వరరావు, పెనక సతీష్ ,పెనక వెంకన్న, శ్యామ్ రావు ,కల్తీ రమేష్, పొడుగు రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

### హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి లో భూసర్వే
### కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి కొనసాగుతున్న సర్వే
### సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**ప్రభాతవార్త, వరంగల్ కలెక్టరేట్ :**

హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఖాజీపేట లోని సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో సోమవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా ఖినక్షఖి పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటి పైలెట్ ప్రాజెక్టు లో భాగం గా ఎంపిక చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారని దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాలలో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హై టెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి ఆఅకాంక్షలు, రేఖాంశాలను నమోదు జరుగుతుందని, దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందని టైటిల్ యజమానులు (హక్కుదారులు) ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చునని మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యం (థీమ్)గా కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి ఈ సర్వే కొనసాగుతుందని వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని నేటి (మంగళవారం)లోగా సర్వే పూర్తి చేస్తారని వారం రోజుల తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను (ఇమేజెస్) అందజేస్తారని, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం హెలికాప్టర్ లో అమర్చిన సర్వే సంబంధిత పరికరాలు వాటి పనితీరును గురించి కలెక్టర్ సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు..

### చట్ట పరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలి..
### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు.




## మహాశివరాత్రి పర్వదినంకు పటిష్టమైన ఏర్పాట్లు

### వారం రోజులపాటు ఉత్సవాలు
### ఏర్పాట్లపై అధికారులకు పలుసూచనలు
### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహాశివరాత్రి పర్వదినంసందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆయా శాఖలకు చెందిన అధికారులకు సూచించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర నిర్వహిస్తున్నందున డిసిపి రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆలయప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో ఉంచుకొని జాతర లో ప్రచారాల కొరకు ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని ముందస్తుగా తెలియజేశారు.జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారునిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, తాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు తొర్రూరు, సూర్యాపేట, హనుమకొండ బస్సు డిపోలనుండి అదనంగా బస్సులను వేయాలన్నారు. పోలీస్ శాఖ గుర్తించిన ఐదు పార్కింగ్ ప్రదేశాలలో ప్రైవేట్ వాహనాలను నిలుపుదల చేయించాలని అందుకు భక్తులు సహకరించాలన్నారు. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవదర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఫూట్‌రూట్ లో త్రాగునీరు ఇబ్బందులు కలగరాదన్నారు.జాతరకొచ్చే భక్తులు వాహనాల వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ లిమిట్ సూచికలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.జాతరకు సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లపై భక్తులు తరలిరానున్నందున పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉచితంగా వైద్యం అందించాలన్నారు.జాతర నిర్వహిస్తున్న వారంరోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఉత్సవ నిర్వహణ అధికారులు ఈనెల 22వ తేదీన మరొకసారి సమావేశం కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం మహాశివరాత్రి జాతర ఉత్సవాల నిర్వహణ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమన్వయ సమావేశంలో జాతర నిర్వహణ నోడల్ అధికారి ఆర్డీవో వెంకన్న, డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్ రావు, డిపిఓ స్వరూప, పోలీస్, ఎక్సైజ్, దేవాదాయ శాఖ అధికారులు, తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..

### భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 329 మంది ఉపాధ్యాయ ఓటర్లు
### నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ...
### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



ఈ నెల 27న జరుగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన పిఓలు, ఏపిఓలు, ఓపిఓ లు, రూటు, సెక్టార్, నోడల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సోమవారంతో నామినేషన్లు ప్రక్రియ పూర్తి అయిందని, 11వ తేదీన నామినేషన్లు పరిశీలన, 13న నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందని పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాభితా 13వ తేది సాయంత్రం ఫైనల్ అవుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా 329 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా 7 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ సక్రమంగా నిర్వహించుటలో పిఓలు, ఏపిఓలు, ఓపిఓల విధులు చాలా కీలకమని తెలిపారు. ఎన్నికలకు 13మంది పీఓలు, 12మంది ఏపిఓలు, 24మంది ఒపిఓలను నియమించామని తెలిపారు. విధులపై పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఎన్నికల సంఘం విడుదల చేసిన హ్యాండ్ బుక్ ప్రకారం సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు హ్యాండ్ బుక్ ను చదవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపరు ద్వారా జరుగుతుందని తెలిపారు. 17ఏ ఉండదని కౌంటర్ ఫైల్ మాత్రమే ఉంటుందని, ఓటరుతో కౌంటర్ ఫైల్ పై సంతకం తీసుకోవాలని, కౌంటర్ ఫైల్ పై ఓటరు యొక్క సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్రం సంఖ్య తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. పురుషుల, మహిళా ఓటర్ల సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇవ్వాలని, ఓటర్లు ఓటు హక్కులో పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారా ఓటు వేసే వ్యక్తి పేరు పక్కన క్రమసంఖ్యలో మాత్రమే నంబర్లు వ్రాయాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ జాగ్రత్తగా మడిచి డబ్బాలో వేయించాలని, ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ ఆఫీసర్ సంతకం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ కేంద్రాల సంఖ్యను వేయాలని తెలిపారు. పిఓలతో పాటు పోలింగ్ కేంద్రాలకు ముగ్గురు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, కాబట్టి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపించాలని, దాన్ని వీడియో చిత్రీకరణ చేయాలని తర్వాత ఆ బాక్సును సీల్ వేసి క్లోజ్ చేసిన తర్వాత పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సు నిండితే మరొక బాక్సు ఏర్పాటు చేస్తే మొదటి బాక్సు నంబర్ పోలింగ్ కేంద్రం నంబర్ స్పష్టంగా రాయాలని సూచించారు. ఓటర్లు బ్యాలెట్ పేపరు ను స్కేల్ తో బాక్సులోకి నెట్టకుండా చూడాలని, గట్టిగా నెట్టడం వల్ల బ్యాలెట్ చిరిగే అవకాశం ఉందని తెలిపారు. ఓటర్ల పేరులో తప్పులు ఉంటే , ఏదేని గుర్తింపు కార్డు ఆధారంగా ధ్రువీకరణ తర్వాత ఓటు హక్కుకు అనుమతించాలని తెలిపారు. టెండర్, ఛాలెంజ్ ఓట్లు ఏవైనా నమోదు అయితే పోలింగ్ అధికారులకు ఇచ్చే ప్రత్యేక మైన ఎన్వలప్ లలో భద్రపరచాలన్నారు.

ఓటర్లకు ఓటు వేసిన తర్వాత ఎడమ చేతి వేలుకు ఇంకును అంటించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు సెల్ ఫోన్, పెన్, పెన్సిల్, మంచినీళ్ల బాటిల్స్ తదితర ఎలాంటి వస్తువులను పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఇతర ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేయాలని అన్నారు. ఈ నెల 23 వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జి5 రూమ్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , శిక్షణా నోడల్ అధికారి సీపీఓ బాబు రావు, ఆర్డీఓ రవి తదితరులు పాల్గొన్నారు.